# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ









తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 సోమవారం 20 జనవరి 2025

Digital Edition


## సీఎం కు హైకమాండ్
# కీలక బాధ్యతలు





INDIAN NATIONAL CONGRESS

24, AKBAR ROAD, NEW DELHI - 110011

SACHIN PILOT, Ex-MP

This is for your kind perusal and necessary action.

Thanking you.

Yours faithfully

(SACHIN PILOT)

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ హైకమాండ్ మరో కీలక బాధ్యత అప్పగించింది. త్వరలో జరగనున్న ఢిల్లీ ఎన్నికల ప్రచారానికి సంబంధించి ఆయనను స్టార్ క్యాంపెయినర్ గా నియమించింది.మొత్తం 40 మందిని ఢిల్లీ ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్లుగా నియమించింది హస్తం పార్టీ. స్లార్ క్యాంపెయినర్ల లిస్ట్ లో ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, కేసీ వేణుగోపాల్ తదితరులు ఉన్నారు. ఇంకా కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖు కు కూడా స్టార్ క్యాంపెయినర్లుగా అవకాశం దక్కింది.ఇటీవల ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. అక్కడ ఎన్నికలకు సంబంధించి మీడియాతో మాట్లాడారు. ఢిల్లీ లిక్కర్ స్కాం పార్టనర్ బీఆర్ఎస్?ను తెలంగాణలో ఓడించామని.. ఇప్పుడు అసలు పార్టనర్ ఆప్?ను ఢిల్లీలో ఓడిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ ఎన్నికల హామీల పోస్టర్లను రేవంత్ విడుదల చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

# పవన్ వ్యాఖ్యలతో
## మాకు సంబంధం లేదు

ప్రజా గొంతుక డెస్క్ నారా లోకేష్ కీలక వ్యాఖ్యలు చేసారు. తిరుపతి ఘటనలో పవన్ చేసిన వ్యాఖ్యలతో టీడీపీకి సంబంధం లేదని వెల్లడించారు. తిరుపతి తొక్కిసలాట ఘటనలో పవన్ టీటీడీ బోర్డు, అధికారులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.తొలుత విభేదించిన ఛైర్మన్.. ఆ తరువాత క్షమాపణ చెప్పారు. పవన్ కోరిన విధంగా బాధితుల వద్దకు వెళ్లి బోర్డు సభ్యులు పరిహార చెక్కులు అందించారు. కాగా, పవన్ చేసిన క్షమాపణ డిమాండ్ తో టీడీపీకి సంబంధం లేదని లోకేష్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు కూటమిలో హాట్ టాపిక్ గా మారాయి.లోకేష్ ను డిప్యూటీ సీఎం చేయాలంటూ టీడీపీ నేతల నుంచి డిమాండ్ వినిపిస్తోంది. పవన్ ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్నారు. మిత్రపక్ష పార్టీ అధినేతగా పవన్ కు మాత్రమే డిప్యూటీ సీఎం హోదా కొనసాగిస్తున్నారు. కాగా, ఇదే సమయంలో టీడీపీ నుంచి లోకేష్ కు ప్రమోషన్ కోసం పార్టీ నేతలు ప్రతిపాదనలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే పవన్ చేసిన డిమాండ్ తో తమ పార్టీకి సంబంధం లేదంటూ లోకేష్ చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఇటీవల వైకుంఠ ఏకాదశి సమయంలో తిరుపతిలో తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు మరణించారు. ఈ ఘటన వేళ పవన్ సీరియస్ గా స్పందించారు.





# చంద్రబాబు వెనుక మోదీ కొండలా ఉన్నారు

ప్రజా గొంతుక డెస్క్ ఏపీ అభివృద్ధిలో అహర్నిశలు కృషిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెనక ప్రధాని నరేంద్ర మోదీ కొండలాగా అండగా ఉన్నారని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు.ఏపీ అభివృద్ధి గురించి అమిత్ షా మాట్లాడుతూ.. గతంలో మీరు కోల్పోయిన వాటిని చంద్రబాబు, మోదీ జోడీ మూడింతలు అభివృద్ధి సాధిస్తుంది. చంద్రబాబు నాయుడు రేయింబవళ్లు రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నారు. మూడు లక్షల కోట్ల అభివృద్ధికి సాయం అందించడం జరిగింది. ఆంధ్రుల ఆత్మగౌరవం అయిన విశాఖపట్టణం స్టీల్ ప్లాంట్ ను ముందుకు తీసుకెళ్లడం ముఖ్యం. అమరావతి రాజధాని ప్రాజెక్టు గత ప్రభుత్వం అటకెక్కించింది. విశాఖ పట్టణం రైల్వే జోన్ ముందుకు తీసుకొచ్చాం. 2028 నాటికి పోలవరం ద్వారా నీరు అందుతుందని వాగ్దానం చేస్తున్నానని అమిత్ షా పేర్కొన్నారు. ఎయిమ్స్ హాస్పిటల్ నిర్మించాం. విశాఖ పట్టణంలో గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీకోసం రెండు లక్షల కోట్లు ఖర్చు పెడుతున్నామని అమిత్ షా అన్నారు. ఏపీ అభివృద్ధిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెనక ప్రధాని నరేంద్ర మోదీ కొండలాగా అండగా ఉన్నారని అమిత్ షా తెలిపారు.





# అపోహలు నమ్మవద్దు..

## గ్రామసభల్లోనే లబ్ధిదారుల ఎంపిక:

ప్రజా గొంతుక డెస్క్ జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలవుతుందన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి 12 వేలు ఇస్తామన్నారు. రాష్ట్రంలోని భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ. 12 వేలు ఇస్తామని చెప్పారు. రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డు ఇస్తుందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామ సభల్లో నిష్పక్షపాతంగా పారదర్శకంగా ఎంపిక చేస్తారని చెప్పారు. ప్రజా పాలనలో ప్రజలందరి సమక్షంలోనే నిర్ణయాలు తీసుకుంటామన్నారు. గ్రామ సభలు నిర్వహించి సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసి జాబితాను తయారు చేస్తారని చెప్పారు.



# బ్యాంక్ ఖాతాదారులకు అలెర్ట్..







ప్రజా గొంతుక డెస్క్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఖాతాదారులకు కీలక ప్రకటన చేసింది. బ్యాంకుల్లో యాక్టివ్ గా ఉన్న అన్ని బ్యాంకు ఖాతాదారుల వివరాలతోపాటు వారి నామినీలను జోడించాలని ఆదేశించింది.ప్రస్తుతం ఉన్న ఖాతాదారులు, కొత్తగా ఖాతా తెరవబోయే వారందరికీ ఇది వర్తిస్తుందని ఆర్బీఐ తెలిపింది.బ్యాంక్ అకౌంట్స్ కు సంబంధించి ఆర్బీఐ ఒక ముఖ్యమైన నోటిఫికేషన్ జారీ చేసింది. ఖాతాదారులు తమ బ్యాంకుల్లోని అన్ని అకౌంట్లో నామినీలను చేర్చుకోవాలని ఆదేశాలు జారీ చేసింది సేవింగ్స్ అకౌంట్స్ నుంచి ప్రారంభించి బ్యాంకులు నిర్వహించే అన్ని ఖాతాలను ఉపయోగించే ఖాతాదారులు తప్పనిసరిగా నామినీలను జోడించాలని పేర్కొంది. ఈ కొత్త నిబంధన కొత్త బ్యాంక్ అకౌంట్స్ తెరిచే కస్టమర్లకే కాదు ఇప్పటికే బ్యాంక్ అకౌంట్స్ ఉపయోగిస్తున్న కస్టమర్లకు కూడా వర్తిస్తుంది. ఆర్బీఐ ఈ విషయాన్ని తెలియజేసి, నామినీలను ఇప్పటికే వాడుకలో ఉన్న బ్యాంకు అకౌంట్లో చేర్చలేదని వెల్లడించింది. ఈ సందర్భంలో ఖాతాదారులు మరణిస్తే..వారి కుటుంబ సభ్యులు డబ్బును విత్ డ్రా చేసుకునే సమస్యను ఎదుర్కొవల్సి వస్తుంది. దీనికి ప్రధాన కారణం ఖాతాదారులు తమ బ్యాంకు అకౌంట్లో ఉన్న డబ్బు ఎవరికీ వారి తర్వాత అందాల్సిన వారసుడిని నియమించకపోవడమే దీని కారణం.



## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరించండి

### ఎమ్మెల్యే జిఎంఆర్ కు వినతిపత్రం అందించిన బీరంగూడ వాసులు

ప్రజా గొంతుక న్యూస్ జనవరి 19అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ ప్రాంతంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరించాలని కోరుతూ శుక్రవారం సాయంత్రం బీరంగూడ ప్రాంతానికి చెందిన పుర ప్రముఖులు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేగూడెం మహిపాల్ రెడ్డికి వినతిపత్రం అందించారు శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బీరంగూడ ప్రాంతంలో ప్రజల అవసరాల కోసం కమ్యూనిటీ హాల్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు 993 ప్రభుత్వ సర్వే నంబర్ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిని కేటాయించాలని కోరారు ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ ఎడ్ల రమేష్ ఆదెల్లి రవీందర్ వివిధ పార్టీల నాయకులు పుర ప్రముఖులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ

### చేసిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్





ప్రజా గొంతుక న్యూస్ జనవరి 19ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తామంతా నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నామని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద బడుగు బలహీన వర్గాల వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామని పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు కష్టకాలంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొంది అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలకు కాట శ్రీనివాస్ గౌడ్ నివాసంలో చెక్కులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్





ప్రజా గొంతుక న్యూస్ జనవరి 19పటాన్చెరురాబోయే గణతంత్ర దినోత్సవం సందర్భంగా పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహించనున్న ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో శనివారం సాయంత్రం స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా మాదిరిగానే జాతీయ జెండా ఆవిష్కరణ వివిధ పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు మార్చ్ ఫాస్ట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలలకు నగదు బహుమతులు అందించడం జరుగుతుందని తెలిపారు ప్రదర్శనలకు అనుగుణంగా మైదానంలో ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అనంతరం మైత్రి మైదానాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్ మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ పటాన్చెరు సీఐ వినాయక్ రెడ్డి వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల హెడ్మాస్టర్లు పాల్గొన్నారు



## డయ్యల్ యువర్ డి ఎం

## ప్రయాణికులు వినియోగించుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట నర్సంపేట డిపో పరిధిలో గల అన్ని గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం కొరకు సలహాలు మరియు సూచనలు చేయుటకు తేది 20/01/2025( సోమవారం )సాయంత్రం 04గంటల నుండి05గంటల వరకు సమయం కేటాయించడం జరిగినది అని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని 9959226052,7382926166 నంబర్లకి ఫోన్ చేయగలరని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి కోరారు.

## అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టలేరు



ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేటనర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని కొంత మంది గుర్తుతెలియని వ్యక్తులు ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తూ చదును చేయడం జరిగింది ఇట్టి విషయం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టికి రాగా వారి సూచనల మేరకు నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఓబీసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు ముఖ్య నాయకులు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఆవరణను ఆదివారం నాడు సందర్శించడం జరిగింది.నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పెండెం రామానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని అరాచకం లేదు. ముఖ్యంగా నర్సంపేట నియోజకవర్గం మరియు పట్టణంలో భూ దందాలు రియల్ ఎస్టేట్ పేరుతో ప్రభుత్వ మరియు ప్రైవేటు వ్యక్తుల భూములను ఆక్రమించుకున్న చరిత్ర బీఆర్ఎస్ నాయకులది అని అన్నారు.పట్టణంలోని పాకాల రోడ్డు మరియు మల్లంపల్లి రోడ్డు అదే విధంగా నెక్కొండ రోడ్డుకు గల అసైన్డ్ భూములను ఆక్రమించుకున్న బీఆర్ఎస్ నాయకుల్లారా ఖబర్దార్ గత పది సంవత్సరాల క్రితం మీ ఆర్థిక పరిస్థితులు ఏమిటి ప్రస్తుతం మీ ఆర్థిక పరిస్థితులు ఏమిటి అనేది నర్సంపేట ప్రజలు గమనిస్తున్నారు అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు అని అన్నారు.నర్సంపేట రాజకీయ చరిత్రను పరిశీలిస్తే పెద్దలు కీర్తిశేషులు పెండెం కట్టయ్య కాంగ్రెస్ పార్టీకి 60 సంవత్సరాలు పేద ప్రజల అభివృద్ధి తన ఊపిరిగా రాజకీయం చేసిన చరిత్ర మా కుటుంబానిది అని అన్నారు సొంత ఆస్తులను అమ్ముకొని ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్న చరిత్ర మా తాతయ్య పెండెం కట్టయ్య గారిదని స్థాయికి మించి విమర్శలు చేస్తే భవిష్యత్తులో తగిన పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.నర్సంపేట నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములను కాపాడుతూ పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడమే కాంగ్రెస్ పార్టీ నాయకుల లక్ష్యమని అదే గత ప్రభుత్వ బీఆర్ఎస్ నాయకులు పేద ప్రజల భూములను ప్రభుత్వ భూములను ఆక్రమించి కోట్ల రూపాయలు గడించిన టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదు అని అన్నారు.నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంబంధించిన భూమిని ఎట్టి పరిస్థితులలో అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మీడియా మిత్రుల ద్వారా కోరాడం జరుగుతుందని వారు మాట్లాడుతూ అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, ములుకల వినోద-సాంబయ్య, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబీ వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళీ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు మోటం రవికుమార్, చిప్ప నాగ, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, బీరం భరత్ రెడ్డి, 8వ వార్డు అధ్యక్షులు గీరగాని రమేష్, 9వ వార్డు అధ్యక్షులు పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, 20వ వార్డు అధ్యక్షులు రామగోని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పేదల గుడిసెల పై పోలీస్ రెవిన్యూ అధికారుల దాడులు దుర్మార్గం



ప్రజా గొంతుక జనవరి 19 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి దమ్మపేట మండలంలో మల్లారం కాలనీ వద్ద ఎన్నో సంవత్సరాలుగా నిరుపయోగంగా మొదటి దశ నిర్మాణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ స్థలలను గత 15 రోజులుగా ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని నివాసాలు నిర్మించుకొని నివసిస్తున్న వారిపై మండల రెవిన్యూ మరియు పోలీసు అధికారులు విచక్షణ రహితంగా దాడులు నిర్వహించటం దుర్మార్గమని అన్నారు.ఇన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న ఆ డబల్ బెడ్ రూమ్ స్థలాలను పట్టించుకోని రెవెన్యూ అధికారులకు అక్కడ నిరుపేదలు నివాస ఏర్పాటు చేసుకోవడం తోటి గుర్తుకు రావటం విడ్డూరంగా ఉందన్నారు,పోలీసుల సహకారంతో దాడులు నిర్వహించి దౌర్జన్యంగా వారి గుడారాలను తొలగించి దౌర్జన్యం చేయడాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ దమ్మపేట మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము అన్నారు.దౌర్జన్యంగా వారి నివాసాలను తొలగించడమే కాకుండా అడ్డుకున్న వారిపై అక్రమంగా పోలీసులు కేసులు పెట్టడం దుర్మార్గ చర్య అని అన్నారు ఎప్పుడైనా వెంటనే నిరుపేదలకు స్థలాలతో పాటు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తోడం దుర్గమ్మ,పండూరి వీరబాబు,అనిల్ కుమార్,పెళ్లూరి జగదీష్,పి శంకర్,గంగాధర నాగమణి,జుంజునూరి ముక్తేశ్వరి, కడమంచి నాగవల్లి,దాసరి సుజాత,నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి



ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):సిఐటియు అఖిల భారత రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం వర్గ సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ ఉర్సుగుట్ట సిఐటియు కార్యాలయంలో జిల్లా సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సదస్సులో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఏం సాగర్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి గారు అధ్యక్షతన జిల్లా సదస్సు జరిగింది.రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపల్లి బాబు సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సిఐటియు రైతు సంగం వ్యవసాయ కార్మికులు జీవనాధారంపై పాలకులు నిరంతరం దాడి చేస్తున్న నేపథ్యంలో జనవరి 19న బలోపేతం చేయడం కోసం సమైక్య పోరాటాలు కార్మిక కర్షక ఐక్య దినంగా జరపాలని సంయుక్తంగా నిర్ణయించాయి.దీన్ని కార్మిక కర్షక రాబోయే రోజులలో కొత్త దిశగా ఐక్య పోరాటాల నిర్వహించాలని అన్నారు 42 సంవత్సరాల క్రితం 1982 జనవరి 19న స్వాతంత్ర భారత చరిత్రలో చైతన్యతమైన ఐక్య పోరాటాల రూపంలో సాధారణ సమ్మె జరిగింది.ఆ సమయంలో పట్టణ గ్రామీణ కార్మికులు కలిసి ఒకే వేదికపై జరిపిన రోజు కార్మిక కర్షక సాధించిన గొప్ప విజయంగా భావించవచ్చు అన్నారు.కేంద్ర కార్మిక యూనియన్లు జాతీయ ఐక్య సంఘటనలు ఫెడరేషన్ జరిపిన సమ్మె సందర్భంగా రూపొందించిన డిమాండ్లతో వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల చెల్లింపు రైతులకు సమగ్ర చట్టం కల్పింపు గిట్టుబాటు ధర చెల్లింపు కార్మికులకు సంబంధించిన కనీస వేతనాల చట్టం అమలుపై నిత్యం పోరాటాలు కొనసాగిస్తూనే ఉన్నారు.ధరలు పెరుగుదల ఆహారం నిత్యవసర వస్తువులు ప్రజా పంపిణీ వ్యవస్థ కోసం సమస్యల పరిష్కారం కొరకు పోరాటాలు ప్రభుత్వాలపై కొనసాగిస్తున్నామన్నారు.

# ఎమ్మెల్సీ కోదండరాం కు వినతిపత్రం ఇచ్చిన బస్తీ దవాఖన సపోర్టింగ్ స్టాఫ్ ఉద్యోగులు



ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):బస్తీ దవాఖానాలలో పనిచేస్తున్న సపోర్టింగ్ స్టాఫ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాకుండా దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్నసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుక వెళ్లి పరిష్కరించాలని తెలంగాణ బస్తీ దవాఖాన లలో పనిచేస్తున్న సపోర్టింగ్ స్టాఫ్ ఉద్యోగులు ఎం.ఎల్.సి .కోదండరాం కు వినతి పత్రం అందజేసిన తెలంగాణ బస్తీ దావఖన కాంట్రాక్టు %ఱ% అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు మంగళపాటి సుమన్,ప్రధాన కార్యదర్శి అంజాద్ అలీఖాన్ తెలిపారు.బస్తి దావఖన సపోర్టింగ్ స్టాఫ్ కు పెండింగ్ లో ఉన్న 4 నెలల వేతనాలు ఇప్పించాలని,ప్రతినెల సక్రమంగా వేతనాలు వచ్చేటట్లు చేయాలని,సపోర్టింగ్ స్టాప్ ఉద్యోగ క్యాడర్ ను కేంద్రము లేదా రాష్ట్ర ఉద్యోగ క్యాడర్ గా గుర్తింపు చేయాలని మరియు కేంద్రం లేదా రాష్ట్రము వేతన విధానము వర్తింపజేయాలని,2019 సంవత్సరం నుంచి నేటి వరకు సపోర్టింగ్ స్టాఫ్ వేతనాలలో మినహాయించి జమ చేయబడని పి.ఎఫ్. ఫండ్ సంబంధిత అకౌంట్లలో జమ చేయించాలని,బ్లడ్ శాంపిల్స్ రవాణా భత్యం ప్రతినెల రెగ్యులర్ గా వచ్చే టట్లు చేయాలని,కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న సపోర్టింగ్ స్టాప్ ను ఏజెన్సీలకు అప్పగించుటను నిలుపుదల చేయాలని,సపోర్టింగ్ స్టాప్ ఇతర శాశ్వత లేదా తాత్కాలిక ఉద్యోగాల కొరకు పూర్తి వయస్సు సడలింపు మరియు పూర్తి సర్వీసు వెయిటేజీ మార్కులతో ప్రాధాన్యత ఇవ్వాలని,ఏజెన్సీ విధానమును రద్దు చేసి కార్పొరేషన్ విధానమును అమలు పరచాలని బస్తి దావఖన సపోర్టింగ్ స్టాఫ్ ఉద్యోగులు ఎం ఎల్ సి కోదండరాం దృష్టికి తీసుక వచ్చారు.ప్రభుత్వం దృష్టికి తీసుక వెళ్లి బస్తీ దావఖన సపోర్టింగ్ సమస్యలను పరిష్కారం కొరకు కృషి చేస్తానని కోదండరాం తెలిపినట్లు సపోర్టింగ్ స్టాఫ్ ఉద్యోగులు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో కన్వీనర్ మెతుకు ఉప్పలయ్య,అడ్వైజర్ ఆకుల శ్రీనివాస్,సపోర్టింగ్ స్టాఫ్ శాంతమ్మ,పావని,మహేష్,సాయి,గోవర్ధిని తదితరులు పాల్గొన్నారు.





# హలో మాదిగ చలో హనుమకొండ

## కళా ప్రదర్శనలు విజయవంతం చేయాలి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):సోమవారం రోజున హలోమాదిగ చలో హనుమకొండ వేయి స్తంభాల గుడి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు జరుగు కళా ప్రదర్శనలు విజయవంతం చేయుటకు మాన్యశ్రీ ముంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం వరంగల్ జిల్లా కిల వరంగల్ మండలం 32 వ డివిజన్ బీరన్నకుంట డప్పుల ప్రదర్శనకు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట రాజు మాదిగ ఆధ్వర్యంలో జరిగినది.ఈ కార్యక్రమానికి 32 వ డివిజన్ కార్పొరేటర్ పల్లం రవి సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మరియు కుల సంఘాల నాయకులు పాల్గొన్న వారు గద్దల కుమార్ మాదిగ,పోలేపాక మల్లేశం మాదిగ,తుంగపల్లి దుర్గయ్య మాదిగ,సింగార కృష్ణ మాదిగ,చింత రాజ మాదిగ,వేల్పుల శ్రీకాంత్ మాదిగ,చింత వేణు మాదిగ,కొలిపాక రవి తేజ మాదిగ, శాతాల గోపి మాదిగ,పులిపాక సిద్ధార్థ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు





ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్ వృద్ధులకు అవగాహన లేక సమయానికి చికిత్స అందకపోవడం వల్ల కంటి సమస్యలు తలెత్తుతున్నాయని కంటి సమస్యల వల్ల సొంత పని చేసుకోలేక కృంగిపోతున్నారు.అటువంటి వారికి కనుచూపు మెరుగయ్యేంతవరకు లక్ష్యం గా నియోజకవర్గ వ్యాప్తంగా మెగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.మునుగోడు నియోజకవర్గంలోని ఏడు మండలాలు రెండు మున్సిపాలిటీలలో ప్రతి నెల ఒకటి చొప్పున ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు ఉంటాయి.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్యం అందించి కనుచూపు మెరుగయ్యేలా లక్ష్యంగా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి, దీనికి ఫౌండేషన్ సౌజన్యంతో ఈరోజు మునుగోడు పట్టణంలోని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు... ఈ వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి జ్యోతి వెలిగించి ప్రారంభించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆయన సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి.మునుగోడు నియోజకవర్గం ఫ్లోరైడ్ పీడత నియోజకవర్గమని ఫ్లోరైడ్ తోపాటు కంటి సమస్యలు ఎక్కువని కంటి సమస్య వల్ల సొంత పని చేసుకోలేక ఇక్కడ ప్రజల కృంగిపోతున్నారని అటువంటి వారికి ఉచితంగా వైద్యం అందించి ఉచితంగా ఆపరేషన్లు చేయించి కనుచూపు మెరుగయ్యేంతవరకు విడతల వారీగా డాక్టర్లతో సమీక్ష చేయించి మందులు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు... ఏడు మండలాలు మున్సిపాలిటీలు కలుపుకొని ప్రతి నెల ఒక ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించేలా 9 నెలలు ప్రణాళికలు రూపొందించామని.ఈ ఉచిత మెగా కంటి వైద్య శిబిరాలలో కంటి సమస్యలు ఉన్నవాళ్లు చూయించుకోవాలని నియోజకవర్గం ప్రజలను కోరారు.దాంట్లో భాగంగానే మునుగోడులో మొదటి ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని 1000 నుండి 1200 మంది వరకు ఈ శిబిరంలో వైద్యం చేయించుకునేల ఏర్పాటు చేశామన్నారు... సామాజిక సేవ చేస్తున్న శంకర కంటి ఆసుపత్రికి ఫీనిక్స్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.



# మన గుడి మన బాధ్యత కార్యక్రమం

ప్రజా గొంతుక పెబ్బేరు పెబ్బేరు పుర పట్టణ హిందూ బంధువుల సహాయ సహకారాలతో హిందూ జాగ్రత్త బృందం ఆధ్వర్యంలో విజయవంతంగా మన గుడి మన బాధ్యత 23వ వారం ఆదివారం పురస్కరించుకొని చౌడేశ్వరి దేవి జాతర పురస్కార కార్యక్రమం. అలాగే చిన్న చౌడేశ్వరి దేవి దేవస్థానం ఆవరణ పరిశుభ్రత కార్యక్రమం విజయవంతం ఈ కార్యక్రమంలో పాల్గొన్న హిందూ జాగృతం సభ్యులకు అలాగే హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ పులిబిడ్డ సాయన్న ముదిరాజ్ స్మారకార్థం విగ్రహ ప్రతిష్టాపన

ఈ కార్యక్రమంలో పాల్గొన్న శంషాబాద్ మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షులు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో(రాజమోని. రవీందర్ గౌడ్)

జిల్లలగూడ, మీర్ పేట్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మీరుపేట్ మినీ ట్యాంక్ బండ్ వద్ద చందనచెరువు ప్రాంగణంలో పులిబిడ్డగా పేరుపొందిన తెలంగాణ రాబిన్ హుడ్ సాయన్న ముదిరాజ్,భారీ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శంషాబాద్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం సభ్యులు ప్రత్యేకంగా హాజరయ్యారు.కార్యక్రమం సందర్భంగా జిల్లలగూడ, మీరుపేట్ ముదిరాజ్ సంఘం సభ్యులు ప్రముఖ ముదిరాజ్ నాయకుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ ని ఘనంగా సన్మానించారు.సాంస్కృతిక గొప్పతనానికి ప్రతీక,ఈ కార్యక్రమం ముదిరాజ్ సంఘం సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రదర్శించడంతో పాటు, సాయన్న ముదిరాజ్ స్మృతిని నిలబెట్టే ప్రాముఖ్యతను అందరికీ తెలియజేసింది.వీరజన్మమైన సాయన్న ముదిరాజ్ చూపిన దారి, తెలంగాణ ప్రజల కోసం చేసిన సేవలు,వారి ఆత్మగౌరవం ముదిరాజ్ సామాజిక గౌరవానికి నిలువెత్తు సాక్ష్యమని కార్యక్రమ నిర్వాహకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ముదిరాజ్ సంఘం సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



# రైతు కూలీలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలని అర్హులైన రైతుల పక్షాన నిలవండి



ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండిదుగ్గొండి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అధికారపక్షమా, ప్రతిపక్షమా...నర్సంపేట నియోజకవర్గం లో అందరు ప్రతిపక్ష నాయకులే , అన్ని ప్రతిపక్ష పార్టీలే. అందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా ఉన్నవారే. అధికార పార్టీలో ఉన్నాం అనే భావన కానీ బాధ్యత కాని ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రవర్తన అట్ల లేదు.ఉంటే ఏ గ్రామానికి ఏమి కావాలి నడుస్తున్న పనులను ఎందుకు ఆపాలి, తెచ్చిన నిధులను ఎందుకు దుర్వినియోగం చేయాలి, నిధులను ఎందుకు రద్దు పరచాలి, ప్రజాస్వామికంగా ఎందుకు వ్యవహరించాలే, ఏ గ్రామానికి ఏం కావాలో, ఏం కాకూడదో ఒక స్పష్టత ప్రజల నుంచి ఆ భావన ఆయనకు కలిగి ఉండాలి.అభిప్రాయం తీసుకోవాలి ..ఆనాడు నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు అన్ని రంగాల్లో దొరికినటువంటి సేవలు , ఈరోజు దొరకడం లేదు , స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి రేవంత్ రెడ్డి ఒక కొత్త డ్రామా 26 జనవరి నాడు 4 పథకాలను ప్రారంభిస్తా అంటున్నాడు...15000 రూపాయలు అన్న రైతు భరోసా 12 వేలకు తెచ్చి మోసం చేశాడు, వ్యవసాయ ప్రతికూలికి 12,000 అన్నాడు కానీ ఇప్పుడు జాబ్ కార్డుకు మాత్రమే ఇష్టం ప్రతి వ్యక్తికి కాదు అది కూడా జాబ్ కార్డు ఉన్న అందరికీ కాదు గుంట భూమి ఉన్న అర్హత లేదు. గుంట భూమి లేకుండా భూమి శూన్యంగా ఉన్నటువంటి కుటుంబానికి మాత్రమే అది కూడా పోయిన సంవత్సరం పరిధి గల దానికి శాస్త్రీయత ఉన్నదనోటికి ఏది పడితే అదే రూలా, ఏ మాట వస్తే ఆ మాటే రూలా, పోయిన సంవత్సరం ఎండాకాల పని దినాల్లో 20 పని దినాలటువంటి కండిషన్ కు శాస్త్రీయత ఏమిటో చెప్పు కొలమానం ఏమిటో చెపుమాధవ రెడ్డి సమాధానం చెప్పాలి, తప్పించుకొని తిరుగుతే కుదరదు కొత్త కొత్త కాబట్టి వదిలేశాం .. కానీ గ్రామాలకు వస్తే ఎవరు వదిలేస్తారు..రేషన్ కార్డు లేని ప్రతి కుటుంబానికి అన్నారు, బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో 6 లక్షల 47 వేల 500 వందల పై చిలుకు రేషన్ కార్డుల పంపిణీ చేశాం.. కానీ ఒకటే గొంతులు పెంచుకొని కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారానికి ఒడిగట్టింది రేషన్ కార్డులు ఇవ్వలేదు అని బదనం చేశారు.... ఇవాళ అందరికీ మేము ఇస్తాం అని అన్నారు. ఇవాళ రేషన్ కార్డులు వారి ప్రజాపాలన దరఖాస్తులు పరిశీలన చేస్తే 18, లక్షల మంది రేషన్ కార్డులు దరఖాస్తులో ఉన్నారు....అసలు ప్రజా పాలన దరఖాస్తు ఎందుకు పెట్టుకోమన్నారు, ఇవాళ ప్రజా పాలన దరఖాస్తుకు ఏమైనా విలువ ఉన్నదా, అందరూ పనులు బందు పెట్టి దరఖాస్తులు పెట్టుకున్నారు.. వాటికి దిక్కులేదు మళ్లీ దరఖాస్తులు అంటున్నారు .లబ్ధిదారులను గ్రామాల్లో ఎంపిక చేయకుండా హైదరాబాద్ సచివాలయంలో ఆర్టిఫిషియల్ ఇంటర్నెట్ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి మొన్న కులగలన పేరుతో ఆ లిస్టు పంపించి విచారణ చేయమంటే అధికారులు భయం భయంగా తిరుగుతున్నారు ప్రజల నుండి ఏం నిరసన వస్తుంది ఇవాళ మేము మీ అందరి ద్వారా నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా ఎల్లుండి 21 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు అంటే 5 రోజులపాటు నిర్వహించే గ్రామసభల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గురించి , రేషన్ కార్డు గురించి , ప్రతి వ్యవసాయ కూలికి 12,000 గురించి , దానితోపాటుగా రైతు భరోసా 15000 రూపాయలు ఇస్తానని మాట గురించి అన్ని గ్రామాల్లో కూడా గ్రామసభల్లో పెద్ద ఎత్తున ప్రజలు భాగస్వామ్యలు కావాలని అన్ని గ్రామ శాఖలు, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు , మీరు మీ గ్రామానికి షెడ్యూల్ ప్రకారంగా పనులు బందు పెట్టి మీ గ్రామసభలో భాగస్వామ్యలై వచ్చిన అధికారులను మీరు అడిగి ప్రశ్నించాలని , నిలదీయాలని , ఎమ్మెల్యే గ్రామసభలకు వస్తే మేనిఫెస్టో కాగితాలను చూపెట్టి ఆ గ్రామాల్లో ఉండబడిన ఇల్లులేని ప్రతి ఒక్కరికి , ఇల్లు అన్నారు ఇవాళ ఊరికి 5 , 10 ఇచ్చి తప్పించుకుంటున్నారు అని చెప్పి నిలదీయాలని , రేషన్ కార్డు 15 శాతం కూడా అర్హులకు రేషన్ కార్డు రావడం లేదు.100 శాతం రేషన్ కార్డులు అందరికీ ఇవ్వాలని, రైతు భరోసా 15000 అని చెప్పి ఓట్లు దండుకున్నావ్ 12000 వేలు అని మోసం చేసావ్ అది కూడా ఒక సీజన్ కి 6000 కాదు ఒక ఎకరానికి 17,500 బాకీ ఉన్నారని చెప్పి రైతులందరూ నిలదీయాలని ముఖ్యంగా వీటితో పాటుగా ప్రతి వ్యవసాయ కూలికి అని చెప్పి మేనిఫెస్టోలో పెట్టారు .

# అర్హులందరికీ రేషన్ కార్డు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్ అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డు అందజేస్తామని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఒక ప్రకటనలో తెలిపారు రేషన్ కార్డు జారీకి సంబంధించి అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు కార్డులు అందజేస్తామని అన్నారు.గ్రామ సభల్లో, వార్డుల్లో, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించిన వాటిని పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు. ప్రజాపాలన ఫారములతో పాటు ఇచ్చిన దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. కుటుంబంలో విభజన అయినవారు కొత్త కార్డు కావాలని తీసుకున్న దరఖాస్తును కూడా పరిశీలిస్తామన్నారు. గతంలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలిస్తామని అన్నారు. ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తు సమర్పించకపోయినా గ్రామాలు, వార్డుల్లోకి వచ్చే అధికారులకు దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు.ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుని ప్రజా పాలన ఆన్లైన్ లో రాని వారు కూడా గ్రామ సభల్లో, ప్రజా పాలన సేవ కేంద్రాల్లో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.




## ఎస్ ఎఫ్ ఐ చౌటుప్పల్ మండల 24వ
# మహాసభలను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్ ఎస్ ఫ్ ఐ చౌటుప్పల్ మండల 24వ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్ కోరారు,స్థానిక మున్సిపల్ కేంద్రం లోని కందాల రంగారెడ్డి స్మారక భవనం లో ఎస్ ఎఫ్ ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి,మండల మహాసభల కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్ మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన చౌటుప్పల్ షాదిఖానా లో జరిగే ఎస్ ఎఫ్ ఐ మండల మహాసభలను జయప్రదం చేయాలని కోరారు, ఈ మహాసభలకు మండల వ్యాప్తంగా ఎన్నికైన 200మంది విద్యార్థి ప్రతినిధులు హాజరువ్వుతారు అన్నారు, ఈ మహాసభలలో మండల వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేస్తారు అని అన్నారు, అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, మండలవ్యాప్తంగా నెలకొన్న విద్యార్థుల సమస్యల పరిష్కారంకై పోరాటాలు రూపొందిస్తామన్నారు.ఈ మహాసభలకు మేధావులు,విద్యావేత్తలు, విద్యార్థి ఉద్యమ శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యులు తీగుళ్ల శ్రీనివాస్, మండల నాయకులు దోనూరి శ్రావణ్, బందారు విక్రమ్,వరుణ్, శివ మరియు తదితరులు పాల్గొన్నారు.




## అంతర్జాతీయ నృత్య కళాకారిని మౌలిక కు
# ఐద్వా , డివైఎఫ్ఐ ల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణి యునెస్కో అంతర్జాతీయ నృత్య మండలి సభ్యురాలు కుమారి మౌలిక బొల్లినాడి కి అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) ల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానంఆదివారం ఉదయం షాపూర్ నగర్ సిఐటియు కార్యాలయంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐద్వా కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షురాలు రావుల స్వాతి, సిఐటియు కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షుడు కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ.... సన్మాన గ్రహీత మౌలిక బొల్లినాడి హైదరాబాదులో సామాన్య కుటుంబంలో పుట్టి పెరిగి కలలను ప్రోత్సహించే తెలుగు కుటుంబం నుండి వచ్చిన ఆమె శాస్త్రీయ సంగీతం వింటూ పెరిగారు శ్రీ పసుమర్తి వెంకటేశ్వర శర్మ, చంద్రశేఖర్ రాపర్ల విద్యార్థి అయిన ఈ యువ నర్తకి భారత దేశంలో, యూఎస్ఏ లో అంతట వివిధ వేదికలపై ప్రదర్శనలు ఇస్తూ ఆమె ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని నృత్య రూపాలకు అధికారిక గొడుగు అయినా యునెస్కో అంతర్జాతీయ నృత్య మండలిలో సభ్యురాలిగా ఎదిగినందుకు మనమెంతో గర్వపడాలని అన్నారు.నేను భవిష్యత్తులో నా సొంత డ్యాన్స్ అకాడమీ ని ప్రారంభించి పేద మధ్యతరగతి పిల్లలకు కూచిపూడిని నేర్పించడం ద్వారా ఈ కళారూపం యొక్క వారసత్వాన్ని కొనసాగించాలనుకుంటున్నాను మన సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన తీసుకురావాలనుకునే పిల్లల కోసం ఒక వేదిక ఏర్పాటు చేయాలనుకుంటున్నానన్నారు. నేను ఐడీసీలో భాగం కావడానికి ఆమోదం పొందుతానని అనుకోలేదు కౌన్సిల్లో పాల్గొనడానికి మీరు ప్రసిద్ధి చెందిన వారి నుండి రికమండేషన్ కలిగి ఉండాలనీ చాలామంది చెప్పారు అయినా నేను సొంతంగా చేయగలనా అని అనుకున్నాను అయినా నేను నా డాన్స్ ప్రోగ్రాములు ప్రదర్శించడం ద్వారా ఐడీసీకి దరఖాస్తు చేశాను సమీక్ష ప్రక్రియ తర్వాత వారు నాకు ఆమోదం అందించారు నా 27వ పుట్టినరోజున ఐడిసి సభ్యత్వాన్ని పొందాను మరియు ఇది నా జీవితంలో నాకు ఉత్తమ పుట్టినరోజు బహుమతి గా నేను చాలా సంతోషపడ్డాను ఇది ప్రపంచ స్థాయిలో మనల్ని మన నృత్యాన్ని నిరూపించుకోవడానికి ఉపయోగపడింది అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సిఐటియు డివైఎఫ్ఐ మహిళా సంఘం వాళ్లందరికీ కూడా పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి ఈ దేవదానం, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు ఆది నాగరాజు, భాష శ్రీనివాస్, సైదులు తిమ్మప్ప, స్నేహసింగ్, తదితరులు పాల్గొన్నారు.



## పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకోబోతున్న
# శ్రీరంగాపురం రంగనాయక స్వామివారి ఆలయం

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో వనపర్తి జిల్లా గన్న శ్రీరంగపురం మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక స్వామి ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం 1 కోటి 50 లక్షలు మంజూరు చేసినట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు.ఈ నిధుల మంజూరిపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి మరియు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.శ్రీరంగసముద్రం రిజర్వాయర్ సమీపంలో ఉన్న ఈ ప్రాంతం పర్యాటకుల కోసం మరింత ఆకర్షణీయంగా మారుతుందని, పర్యాటక కేంద్రంగా మారితే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.బోటింగ్,సౌకర్యం,సుందరీకరణ, లైటింగ్, గార్డెన్స్ నిర్మాణం,కాటేజ్ లో ఏర్పాటు,రెస్టారెంట్లు ఏర్పాటు,కాలినడక దారులుఈ విధంగా పలు ఏర్పాట్లు చేసి, శ్రీరంగపురం ప్రాంతాన్ని పర్యాటక దృష్టికి మరింత ఆకర్షణీయంగా మారుస్తామని ఎమ్మెల్యే తెలిపారు.



# చిత్తారమ్మ దేవి దయతో
# ప్రజలంతా సంతోషంగా ఉండాలి

**-కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి**

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 - గాజులరామారం డివిజన్ చిత్తారమ్మ దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న దేవాలయ స్వర్ణోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజక్కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చిత్తారమ్మ దేవి అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో , సుఖ సంతోషాలతో , అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, కోలన్ శ్రీనివాస్ రెడ్డి ,డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ , సిద్దనోల సంజీవరెడ్డి ,పాలకృష్ణ , రాజేందర్ రెడ్డి ,బాల్ రెడ్డి అవిజె హన్మంతు , శ్రీధర్ వర్మ , శ్రీకాంత్,వేణు గౌడ్ నరేందర్ రెడ్డి , డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## రాములోరి సన్నిధిలో నూతన
# వాసవి క్లబ్ కమిటీ ఎన్నిక.

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్ అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ ఇల్లంతకుంట సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆలయ ప్రాంగణంలో వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించినట్లు వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ అయిత రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నిరుపేదలకు సేవలు అందించడంలో వాసవి క్లబ్ ఎప్పుడు ముందు ఉంటుందని ఆమె అన్నారు. ఇల్లంతకుంట మండలం వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. వాసవి క్లబ్ ఇల్లంతకుంట మండల అధ్యక్షుడిగా వంగల ప్రవీణ్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా గుండా శ్రీనివాస్ కోశాధికారిగా కండెం వేణు చేత జిల్లా గవర్నర్ ఇల్లందుల కిషోర్ ప్రమాణ స్వీకారోత్సవం చేయించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జెర్సీ నగునూరి శైలజ జిల్లా క్యాబినెట్ సెక్రటరీ ఉందా కేదారి మాట్లాడుతూ, ఇల్లంతకుంట మండల వాసవి క్లబ్ నూతన కమిటీకి వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ, రాబోయే రోజుల్లో వాసవి క్లబ్ ద్వారా నిరుపేదలకు విశిష్ట సేవలు అందించాలని సూచించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, మాపై నమ్మకంతో మాకు ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామని భవిష్యత్తులో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మెరుగైన సేవలు అందిస్తూ ముందుకు కొనసాగుతామని తెలిపారు. అదేవిధంగా మరికొంతమందిని సభ్యులుగా చేర్చుకుంటామని వాసవి క్లబ్ తో పాటు వాసవి వనితా క్లబ్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని త్వరలోనే మరో వాసవి క్లబ్ ఏర్పాటు చేసి మండలంలో విస్తృత సేవలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# సైదాబాద్ రైల్వే గేట్ నాలుగు రోజులు మూసివేత..

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్జమ్మికుంట నుండి బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ ల మధ్య లెవెల్ క్రాసింగ్ గేట్ నంబర్: 23ఈ, లో అత్యవసర మరమ్మతుల కారణంగా సైదాబాద్ నుండి శాయంపేట గ్రామాల మధ్య కలిపే రహదారిపై గేట్, తేదీ 20.01.2025 నుండి 24.01.2025 వరకు మూసి వేయబడుతుందని, ఈ దారి గుండా వెళ్లేవారు ప్రత్యామ్నాయ మార్గం చూసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే అధికారి, ఎస్ ఎస్ ఈ నార్త్ పి వే కాజీపేట వారు ఒక ప్రకటనలో తెలిపారు.





## ప్రియదర్శిని క్లబ్ ఆధ్వర్యంలో
# ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ఇటీవల మరణించిన పోరండ్ల రాజు కుటుంబ సభ్యులను ప్రియదర్శిని క్లబ్ కన్వీనర్ చల్ల రగోత్తమ్ రెడ్డి , పరామర్శించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంగా 50 కేజీల బియ్యాన్ని మరియు 2000 రూపాయలు అందజేశారు గొప్ప మనసు చాటుకున్న ప్రియదర్శి అసోసియేషన్ ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని క్లబ్ అధ్యక్షులు బండా రంజన్ రెడ్డి , ప్రియదర్శిని క్లబ్ కో కన్వీనర్ గోరంట్ల వెంకట నారాయణ , ప్రియదర్శిని క్లబ్ గౌరవ సభ్యులు మూషిని సారయ్య , రామారపు భద్రయ్య , నేతుల సారంగపాణి , వనం ఏకాంతం, చల్లా కమలాకర్ రెడ్డి , పొట్లపల్లి వీరస్వామి , గట్ల వరుణ్ , తాళ్లపల్లి భాస్కర్ , పోరండ్ల శ్రీను, రాయరాకుల సాంబయ్య , గొల్లపల్లి సోమేష్ పొట్లపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ.



ప్రజాగొంతుక( మెదక్ ప్రతినిధి)ఆదివారం మెదక్ మండలం పాతూర్ గ్రామంలో న్యూ రేషన్ కార్డ్ వెరిఫికేషన్ క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు నూతన రేషన్ కార్డులు జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలపై ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియని చివరి లబ్ధిదారుల వరకు అందిస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందొద్దని తెలిపారు.ఇంతకుముందు జరిగిన సర్వేలలో ఎప్పుడు దరఖాస్తు ఇవ్వకపోయినా గ్రామ సభలో వాళ్ళ చేత కొత్త దరఖాస్తులు తీసుకోబడుతాయి. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యంగా వివరించారు.ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామసభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారిచేసినట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం రేషన్ కార్డ్ ల లబ్ధిదారుల జాబితా సామిజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే ఆదారంగా తయారు చేసిందని, ఇది తుది జాబితా కాదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి 4 ప్రతిష్టాత్మక పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి అమలుకు శ్రీకారం చుట్టబోతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పులకై దరఖాస్తులు స్వీకరించాలని ఆయన స్పష్టం చేశారు. గతంలో స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. ఈ నెల 21 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాటు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు.



# ఆర్థిక సహాయం
## అందజేసిన ఏలే చంద్రశేఖర్

యాదాద్రి భువనగిరి జనవరి 19 ప్రజా గొంతుక ప్రతినిధి. యాదాద్రి భువనగిరి జిల్లాలోని.రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్న రాపోలు రమ్య (భర్త) నరేష్ కు ఆదివారం. భారతీయ జనతా పార్టీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు ఏలే. చంద్రశేఖర్.పదివేల రూపాయలు.ఆర్థిక సహాయాన్ని మృతురాలు ఇంటికి వెళ్లి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు శ్రీ బోళ్ల సుదర్శన్ మరియు మండల నాయకులు బచ్చ. శ్రీనివాస్ , రేగురి అమరేందర్, బుంగమట్ల మహేష్, ఎదురుగట్ల వెంకటేశం, రంజిత్ రెడ్డి, అమనగంటి శివ, బుంగమంట్ల పెద్ద మహేష్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# లెనిన్ శతవర్ధంతి ముగింపు
# సభ గోడపత్రిక ఆవిష్కరణ



ప్రజా గొంతుక జనవరి 19 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధిములకలపల్లి మండలం తిమ్మంపేట గ్రామంలో మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సభ గోడ ప్రతిని,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ మాట్లాడుతూ.జనవరి 21 2024 నాటికి మార్క్సిస్ట్ మహోపాధ్యాయులలో ఒకరైన కామ్రేడ్ లెనిన్ అమరుడై వంద సంవత్సరాలు నిండుతున్నదని.ఈ సందర్భంగా సంవత్సర కాలం పాటు 2024 జనవరి 21 నుండి 2025 జనవరి 21 వరకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకత్వంలో,తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ఆయన కృషిని తెలియజేయాలనీ,రచనలను అధ్యయనం చేయాలని,సభలు,సమావేశాలు నిర్వహించాలనీ పిలుపునిచ్చిందని అన్నారు.ఈ సందర్భంగా ఈ నెల జనవరి 21 హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి ముగింపు సభను ఏర్పాటు చేయడం జరిగిందని.ఈ సభలో మాస్ లైన్ పార్టీ కేంద్ర,రాష్ట్ర నాయకత్వం ప్రసంగాలు ఉంటాయని అన్నారు.ఈ సభలో పార్టీ శ్రేణులు,విప్లవ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు యర్రగొర్ల రామారావు,నకిరకంటి నాగేశ్వరరావు,పుప్పాల నాగేశ్వరరావు గడ్డం వెంకటేష్,చుక్క శ్రీను,స్వయం వెంకటేష్,కోర్సా వెంకటేష్,సున్నం రాజు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల మున్సిపాలిటీని కార్పొరేషన్ గా మార్చిన రేవంత్ రెడ్డికి పాలాభిషేకం



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా

ఆదివారం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నివాసంలో రాష్ట్ర ప్రభుత్వం మంచిర్యాల మున్సిపాలిటీని కార్పోరేషన్ గా ఏర్పాటు చేస్తూ గెజిట్ విడుదల చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు డిసిసి అధ్యక్షురాలు సురేఖ కాంగ్రెస్ నాయకులతో కలిసి పాలాభిషేకం చేసినారుఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, నస్పూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్, లక్షెటిపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఘనంగా వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం.

సమాజ సేవలో వాసవి క్లబ్ ముందుండాలి. వాసవి క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రేణి కుంట్ల శ్రీనివాస్.
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



జమ్మికుంట వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రేణిగుంట్ల శ్రీనివాస్ గవర్నర్ ఇల్లందుల కిషన్ హాజరయ్యారు. అనంతరం వాసవి మాత చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, జమ్మికుంట వాసవి క్లబ్ నూతన కమిటీకి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ అధ్యక్షులుగా అయితు రమేష్ ప్రధాన కార్యదర్శిగా గుడివాడ వెంకట సతీష్ కోశాధికారిగా రేణిగుంట రాజు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ, సమాజ సేవలో వైశ్యులు అందిస్తున్న సేవలు అభినందనీయమని కులమతాలకు అతీతంగా నిరుపేదలకు సేవ చేయడంలో వైశ్యులు ఎప్పుడు ముందంజలో ఉంటారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. నూతన కమిటీ గా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు రాబోయే రోజుల్లో వాసవి క్లబ్ సేవలను పారదర్శకంగా నిర్వహించాలని వారికి సూచించారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్నామని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు అందించడానికి ప్రణాళికలు రూపొందించడం జరిగిందని త్వరలోనే వాటిని ప్రారంభిస్తామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ, మాపై నమ్మకంతో మాకు ఈ అవకాశాన్ని కల్పించిన వాసవి క్లబ్ కుటుంబ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. మాకు అప్పగించిన బాధ్యత ను సక్రమంగా నిర్వహిస్తామని వాసవి క్లబ్ సేవలను పదిమందికి ఉపయోగపడేలా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. వాసవి క్ల బ్ సభ్యుల సహకారంతో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం నూతన కమిటీ ఆధ్వర్యంలో అతిథులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్షులు అయితు రమేష్ ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్ కోశాధికారి రేణిగుంట్ల రాజు తోపాటు జిల్లా బాధ్యులు తంగళ్ళపల్లి రాజ భాస్కర్ రీజినల్ చైర్మన్ అయిత రమాదేవి జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ గందే ప్రవీణ్ జాంసాని రమేష్ రావికంటి నీలకంఠం రావికంటి మధుబాబు జిల్లా చైర్మన్ గుండా కేదారి జోనల్ చైర్మన్ సుద్దాల శ్రీనివాస్ మాజీ అధ్యక్షులు లెంకలపల్లి శరత్ కుమార్ తోపాటు వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల

ఆదివారం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ ఆయన నివాసంలోమంచిర్యాల నియోజకవర్గానికి చెందిన ముఖ్యమంత్రి సహాయకనిధి సీఎంఆర్ఎఫ్ చెక్కులు 106 మంది లబ్దిదారులకు 32,38500/- రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందజేసినారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, నస్పూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు ,మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, లక్షెటిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా.నాయకురాలు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## భవన నిర్మాణ రంగంలో మోసపోతున్న మైగ్రేడ్ కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ డిమాండ్

లేబర్ అడ్డాపై మౌలిక సదుపాయాలు కల్పించాలి భవన నిర్మాణ కార్మిక చట్టం ప్రకారం కార్మికులకు సరైన వేతనాలు చెల్లించాలి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో





గండిపేటలో ఆదివారం నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మూడవ మహాసభలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహాసభలో మాట్లాడుతూ, బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్న కొందరు కార్పొరేట్ కన్స్ట్రక్షన్ కంపెనీలు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన మైగ్రేడ్ కార్మికులపై అన్యాయంగా అధిక పని వేళలు మోపుతూ తక్కువ వేతనాలు చెల్లిస్తున్నట్లు ఆరోపించారు.కార్మికులపై ఆర్థిక భవన నిర్మాణ కార్మిక చట్టం ప్రకారం కార్మికులకు సరైన వేతనాలు చెల్లించకపోవడం, లేబర్ అడ్డాల వద్ద మౌలిక సదుపాయాలు (మంచినీరు, టాయిలెట్లు) లేకపోవడం వంటి సమస్యలు తీవ్రమయ్యాయని పర్వతాలు తెలిపారు. లేబర్ అడ్డాల వద్ద అవసరమైన సదుపాయాలు అందించాలి. కార్పొరేట్ కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.కార్మికుల వేతనాలను చట్టబద్ధంగా పెంచి వారి హక్కులను కాపాడాలి. కార్మికుల సంక్షేమానికి సంబంధించిన పనులను వేగంగా అమలు చేయాలి.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఏఐటీయూసీ కట్టుబడి ఉంటుందని పర్వతాలు పేర్కొన్నారు. భవిష్యత్తులో కార్మికుల హక్కుల కోసం మరిన్ని ఉద్యమాలు చేపట్టనున్నట్లు హామీ ఇచ్చారు.ఈ మహాసభలో సామిడి శేఖర్ రెడ్డి, ఎస్. మల్లేష్, కే. చందు యాదవ్, దాసరి ప్రసాద్, కన్యగారి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 164 వారాలుగా మహాయజ్ఞం ల జరుగుతున్న అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మీకోసం మేమున్నాం టీం చర్ల వారి అధ్వర్యంలో నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 164 వ వారం కార్యక్రమానికి చి"ధృతిక రాళ్లపల్లి శ్రీమతి%uు%హిమజా సుబ్రహ్మణ్యం జన్మదినోత్సవం సందర్భంగా మన్నేపులి శ్రీనివాసరావు లక్ష్మీ మన్నేపులి కార్తీక్ లు పంపిన వితరణతో చర్ల శాంతి భవన్ ధనికొండ చిన్నారి రిపైర్ షాప్ వద్ద సుమారు 250 మందికి ఉచిత భోజనాలు పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ గత 164 వారాలుగా జరుపుతున్న ఈ మహాయజ్ఞం కు సహకరిస్తూన్న దాతలకు కృతజ్ఞతలు,తెలుపుతూ గత 28 వారాలుగా వారాంతపు అన్నదానం కార్యక్రమాల్లో ఉచిత అరటిపండ్లు పంపిణీ చేస్తూన్న బళ్లారి రవి కి ధన్యవాదములు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రౌతు నర్సింహారావు, ముమ్మనేని అరవింద్,శిరిపురపు శివ, దొడ్డ ప్రభుదాస్,పాశికంటి సంతోష్, బండి వేణు,దొడ్డి సూరిబాబు,సొల్లంగి నాగేశ్వరరావు,కర్ణాటి మధు,పోలూరి శ్రీను,ఉమ్మలేటి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల్లో అగ్రభాగం ఆడపడుచులకే

మహిళలకు కాంగ్రెస్ లోనే ఉన్నత పార్టీ పదవులు ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి19 చిక్కిరి.శ్రీకాంత్



సోలార్ ప్లాంట్స్, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే సిలెండర్, ఇళ్లు, రేషన్ కార్డులు అమ్మలకే: కెఎల్ఆర్ మహేశ్వరం నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా కందుల సమతా ప్రకాష్ ను కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అభినందించారు. తుక్కుగూడ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... హస్తం పార్టీ, సోనియాగాంధీ నాయకత్వంలో ఆడపడుచులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని కొనియాడారు.భవిష్యత్ లో మహిళలకు అధిక రిజర్వేషన్లు, పదవులు, ఉన్నత స్థానాల్లో అవకాశాలు వస్తాయని... వాటన్నింటినీ బాధ్యతతో అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు కిచ్చెన్న.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వం ఎంతో నమ్మకంతో బాధ్యత అప్పగించినందుకు మహేశ్వరం నియోజకవర్గంలో మహిళా నాయకత్వం బలోపేతం చేయాలని లక్ష్మారెడ్డి కోరారు. వచ్చే స్థానిక సంస్థలు, మున్సిపల్, కార్పొరేషన్లల్లో అధిక సీట్లు కేటాయిస్తామని కేఎల్ఆర్ భరోసా ఇచ్చారు.మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 సిలెండర్, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు, పదవులపై ఎక్కువ ప్రచారం చేయాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు.ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ మాల మహానాడు జిల్లా కన్వీనర్ గా తోటమల్ల

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దళితుల ఐక్యతే ప్రధాన ఏజెండాగా పనిచేస్తూ ముందుకు సాగుతామని జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కన్వీనర్ తోటమల్ల రమణమూర్తి వెల్లడించారు.శనివారం పాల్వంచ పట్టణ కేంద్రంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్లో పాల్వంచ పట్టణ అధ్యక్షులు దారా చిరంజీవి అధ్యక్షతన ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు కాలే పుల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ మాల మహానాడు జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో జాతీయ కార్యదర్శి,జిల్లా ఇన్ ఛార్జ్ అశోద భాస్కర్ సమక్షంలో నూతన జిల్లా కన్వీనర్ గా తోటమల్ల రమణమూర్తి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కన్వీనర్ గా ఎన్నికైన రమణమూర్తి మాట్లాడుతూ జిల్లాలో మాల మహానాడు బలోపేతానికి కృషి చేస్తూ, దళితుల ఐక్యతే ప్రధాన ఏజెండాగా పని చేస్తామని వెల్లడించారు.జిల్లాలో మాలల సంక్షేమం కోసం శక్తి మేర కృషి చేస్తామని తెలిపారు.అలాగే త్వరలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్ రావు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పర్యటించి నియోజకవర్గ కమిటీలు,మండల కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.గతంలో ఉన్న అన్ని కమిటీలను రద్దు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.తన నియామకానికి కృషి చేసిన జాతీయ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు అద్దంకి దయాకర్,రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి,జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు గుడివాడ రాముల కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా,నియోజకవర్గ,మండల మాల మహానాడు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆక్యుపంచర్ మరియు న్యాచురోపతి శిబిరం

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందన చెరువు కట్ట పైన "సృష్టి ఆక్యుపంచర్ మరియు న్యాచురోపతి" ఏర్పాటు చేసిన ఆక్యుపంచర్ మరియు న్యాచురోపతి శిబిరాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పట్లోల్ల సబితా ఇంద్రా రెడ్డి ప్రారంభించడం జరిగింది.వేముల విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో దాదాపు 15 మంది హీలర్లు హాజరై ఎంతో మంది రోగులకు చికిత్స అందించారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తను కూడా ఈ చికిత్స తీసుకున్నానని ఈ చికిత్స ఎంతో మేలైనదని, ఎటువంటి మందులు లేకుండా తగ్గించుకోవడం ఎంతో సుఖమని ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు,క్యాంపుని నిర్వహిస్తున్న హీలర్లను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు సిద్ధాల లావణ్య బీరప్ప,సిద్ధాల పద్మ అంజయ్య,ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, నాయకులు దీప్ లాల్ చౌహాన్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి,వంటేరు నరసింహా రెడ్డి,మీర్ పేట్ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి సునీత బాలరాజు, విజయలక్ష్మి,నగరపాలక సంస్థ కమీషనర్ శ్రీ ఆర్.జ్ఞానేశ్వర్,నిర్వాహకులు వేముల శ్రీధర్,జ్యోతి మరియు సియాన్ అధినేత సుధాకర్, ఉపాధ్యాయురాలు జ్యోతి పాల్గొన్నారు.అర్కల కామేష్ రెడ్డి మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు

## అర్హులైన లబ్ధిదారులు ఆందోళనచెందవద్దు

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట జనవరి 19



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలో మండల కాంగ్రెస్ కుటుంబ సభ్యులు భాగస్వాములు కావాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి పిలుపునిచ్చారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోస,రైతు భరోస, నూతన రేషన్ కార్డుల పంపిణీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరు లేని పథకాలకు అర్హులైన లబ్ధిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. పథకాల కోసం దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు. ఈనెల 21 నుంచి 25 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్న తరుణంలో సభలలో సైతం దరఖాస్తు చేసుకోవచ్చని లబ్ధిదారులకు సూచించారు. దీనిపై అర్హులు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సాగుభూములకే రైతు భరోసా ఇవ్వడం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతను ఇవ్వడం, భూమి లేకుండా ఉపాధి హామీ పనిచేసుకునే నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇవ్వడం, గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు ఇవ్వడం లాంటి పథకాలు ప్రవేశ పెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. పేదలకు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాలకతీతంగా మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, డైరెక్టర్ శానం కుమారస్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్ల చక్రపాణి,వైనాల కుమారస్వామి, దుబాసి కృష్ణమూర్తి, నిమ్మల రమేష్, కొమ్ముల భాస్కర్ , డిటి రెడ్డి, గోపాల్ రెడ్డి, బూర పైడి, జగన్ ,బిక్షపతి ,చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

## పండుగ సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన సబితా ఇంద్రారెడ్డి ..

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్





మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ చందన చెరువు కట్ట పైన "శ్రీ పండుగ సాయన్న గారి విగ్రహావిష్కరణ" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డిసబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ :- పండగ సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు ఇక్కడ ప్రదేశాలు జన సందోహంతో పండగవాతావరనాన్ని తలపించేలా ఉందన్నారు, పండగ సాయన్న జీవితాన్ని ఆదర్శనంగా తీసుకోవాలని, అన్యాయం ఎక్కడ జరిగిన ఎదురించే తత్వం కలిగి ఉండాలని, పండగ సాయన్న జీవిత చరిత్రను భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా అందించాలన్నారు.కార్యక్రమంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు వివిధ పార్టీలకు చెందిన నాయకులు,ముదిరాజ్ సోదరులు ప్రింట్ మీడియా ఎలక్ట్రిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## కేకే విద్యా విహార్ వ్యవస్థాపకులు షౌకత్ అలీ సంస్మారణక సభ

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా

ఆదివారం మందమర్రి కె. కె. విద్యా విహార్ విద్య సంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయలు షౌకత్ అలీ ఖాన్ సార్ గారి సంస్కరణ సభకు చెన్నూర్ ఎమ్మెల్యే జి వివేక్ , మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు మంచిర్యాల జిల్లా ట్రస్మా ప్రైవేట్ పాఠశాల సంఘం అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. అనంతరం అజీజ్ మాట్లాడుతూ ఆయన సేవలను కొనియాడారు. ఆయన స్మారకార్థం గ్రంథాలయ భవన నిర్మాణనికి జిల్లా ట్రస్మా తరుపున 50,000 వేల రూపాయలు మరియు మందమర్రి తవక్కల్ స్కూల్ తరఫున 25,000 వేల రూపాయలు విరాళం అందజేసినారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## శ్రీలక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవాలు.

హాజరై ప్రత్యేక పూజలు చేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 19:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,సికింద్లా పూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ జాతర ఉత్సవాలు సంక్రాంతి మొదటి వారం నుండి శివరాత్రి వరకు జరగనున్నాయి , ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రా గౌడ్ ,మన్సూర్ , కల్లూరి హరి కృష్ణ ,మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ ,స్థానిక తాజా మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ పోచయ్య ,నాయకులు గూడూరు యాథా గౌడ్ , నర్సింగ్ రావు, వాకిటి హన్మంత్ రెడ్డి,నరసింహా రెడ్డి,బిక్షపతి రెడ్డి,సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మర్రి మహేందర్ రెడ్డి,కుంట లక్ష్మణ్,యువ నాయకులు రాకేష్ రెడ్డి, శైలేందర్ గౌడ్,సాయి గౌడ్, సమీర్ ,సాకేత్ ,తదితరులు పాల్గొన్నారు

## ఉమ్మడి వరంగల్ జిల్లా సకల జనుల సంఘీభావ ర్యాలీ

ఫిబ్రవరి 7న హలో మాదిగ చలో హైదరాబాద్ లక్ష డప్పులు వేల గొంతులు సభ విజయవంతం చేయాలి41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కలకట్ల యాకూబ్ మాదిగ ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్)




:సోమవారం రోజున హలో మాదిగ చలో హనుమకొండ వేయి స్తంభాల గుడి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు జరుగు కళా ప్రదర్శనలు విజయవంతం చేయుటకు మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం 41వ డివిజన్ ఉర్సు ఎస్సీ కాలనీ డప్పుల ప్రదర్శనకు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట రాజు మాదిగ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమానికి 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కలకోట్ల యాకుబ్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మరియు కుల సంఘాల నాయకులు పాల్గొన్న వారు మంద. బాబురావు మాదిగ,పోలేపాక. ఎల్లయ్య మాదిగ,మైదం. సుదర్శన్ మాదిగ,కలకొట్ల. కొర్నేలు మాదిగ,ఈదుల. బిక్షపతి మాదిగ,మంద. మల్లికార్జున్ మాదిగ,గబ్బెట. బొందాలు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ కు సి.ఎల్.సీ సంపూర్ణ మద్దత్తు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
ఎస్సీ వర్గీకరణ న్యాయమైనదిపౌర హక్కుల సంఘం



ఉమ్మడి జిల్లా ఎస్సీ వర్గీకరణ (ఎబిసిడిల) కు పౌర హక్కుల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దత్తు తెలియజేస్తుందని ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు,రాష్ట్ర నాయకులు ఎస్. ఉపేందర్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఆదివార స్థానిక విలేకరుల తో మాట్లాడారు. ఇటీవల ఎస్సీ వర్గీకరణ అంశం వివాదస్పదంగా మారడం శోచనీయమన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వాల అవకాశవాద రెండు నాలుక ల ధోరణి వల్ల మరింత వివాదాస్పదం అయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వివాదానికి కారణమైన పాలకుల వైఖరిని ఎడగట్టటం కోసం ఆయా సంస్థలు షంయమనం పాటించాలని కోరారు. అసెంబ్లీలో చట్ట బద్ధత తీసుకురావాల్సిన అవసరం కాంగ్రెసు పై ఉందని ఆయన అన్నారు.

## పండుగ సాయన్న విగ్రహ ఆవిష్కరణ మహోత్సవంలో పాల్గొన్న కొండా అందెల

తెలంగాణ ప్రజా వీరుడు పండుగ సాయన్న - కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేద ప్రజల కడుపు నింపిన పోరాటయోధుడు పండుగ సాయన్న - శ్రీరాములు అందెల ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి19 చిక్కిరి శ్రీకాంత్





మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ చందన చెరువు కట్టపై ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి పండుగ సాయన్న విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బిజెపి పార్లమెంట్ విప్ కొండ విశ్వేశ్వర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్‌లి తో కలిసి పాల్గొని పండుగ సాయన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా వీరుడు పండుగ సాయన్న నిత్యం పేద ప్రజల కోసం ఆలోచించేవాడని, రజాకార్ల అన్యాయాలను ఎదిరించి నిలిచి ప్రతి ఒక్కరికి అండగా నిలిచాడని గుర్తు చేశారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ పేద ప్రజల కడుపు నింపిన మహనీయుడు పండుగ సాయన్న అని కొనియాడారు, ఆకలితో అల్లాడుతున్న గ్రామాలలో పండుగ సాయన్న అడుగుపెడితే వారి కడుపు నింపి పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చిన ఘనత వల్లే సాయన్నకు పండుగ సాయన్న పేరు వచ్చిందని అన్నారు. పండుగ సాయన్న ఆనాటి నిరంకుశ నిజాం అధికారులను ప్రశ్నించి వారిని ఎదిరించి తన సొంత సైన్యాన్ని స్థాపించుకొని పోరాడిన పోరాట యోధుడని అలాంటి మహావీరుడి స్ఫూర్తితో భవిష్యత్ తరాలు పోరాటాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శివ శంకర్ ముదిరాజ్, సభ అధ్యక్షులు దయానంద్ ముదిరాజ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మద్దిరాజశేఖర్ రెడ్డి, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్1,2 బిజెపి అధ్యక్షులు బిక్షపతి చారి, ముఖేష్ ముదిరాజ్, మాజీ బీజేపీ అధ్యక్షులు పెంద్యాల నరసింహ, కార్పొరేటర్లు కీసర గోవర్ధన్ రెడ్డి, భీమ్ రాజ్, గౌరీ శంకర్, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, బిజెపి సీనియర్ నాయకులు గాజుల మధు, సోమేశ్వర్, ధ్యాసని తిరుపతిరెడ్డి, గడ్డం జగన్, కాశిరాం యాదవ్, గోపినాథ్, తుమ్మల రమేష్, జగన్, బిజెపి, బీజేవైఎం నాయకులు మరియు ముదిరాజ్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

## ప్రమాద రహిత పట్టణంగా కొత్తగూడెంను తీర్చి దిద్దుదాం

ట్రాఫిక్ నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం పార్కింగ్ కోసం స్థలాలను అన్వేషించాలి కార్పొరేషన్ ఏర్పాటుతో అధికారులపై మరింత బాధ్యత పెరిగింది రోడ్డు భద్రత వారోత్సవాల సదస్సులో ఎమ్మెల్యే కూనంనేని, ఎస్పీ రోహిత్ రాజ్ ప్రజా గొంతుక న్యూస్ జనవరి 19 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం )



సమన్వయంతో పనిచేసి కొత్తగూడెం పట్టణాన్ని ప్రమాద రహిత పట్టణంగా తీర్చి దిద్దుదామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా ఎస్ పి రోహిత్ రాజ్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకోని కొత్తగూడెం క్లబ్బులో ఆదివారం జరిగిన పోలిసు సిబ్బంది, వ్యాపారస్తులు, ప్రైవేటీ వాహన డ్రైవర్లు, పట్టణ ప్రముఖులతో ఏర్పాటు చేసిన సదస్సుకు వారు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు. ట్రాఫిక్ నియంత్రణ కేవలం పోలీసులదే కాదని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు. డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించి ప్రమాదాల నియంత్రణకు సహకరించాలని, మద్యం, నిర్లక్ష్యం ప్రమాదాలకు ప్రధాన కారణమని వాహదారులు గుర్తించి నడుచుకోవాలన్నారు. రోడ్ల అభివృద్ధికి తగినన్ని నిధులు రాబడుతున్నామని, రోజురోజుకు పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా రోడ్లను అభివృద్ధి చేసుకువాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి సెంటర్లు ప్రమాదాలను గుర్తించేందుకు సిసి కెమెరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. పార్కింగ్ స్థలాల ఏర్పాటుకోసం ప్రభుత్వ శాఖలు స్థలాలను అన్వేషించి నీవెందిక అందించాలని సూచించారు. చిరువ్యాపారులు రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు ఏర్పాటు చేయడంవల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని, నిబంధనలు పాటించి షాపులు ఏర్పాటు చేసికువాలని సూచించారు. కార్పొరేషన్ ఏర్పాటుతో పోలిసు శాఖ, రోడ్డు ట్రాఫిక్ శాఖ, మున్సిపల్ శాఖపై మరింత బాధ్యత పెరుగుతోందని, సమన్వయంతో పనిచేసి సమస్యలను అధిగమించాలని కోరారు. అనంతరం రోడ్డు భద్రత వారోత్సవాల ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రహమాన్ అధ్యక్షతన జరిగిన సదస్సులో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, తహసీల్దార్ పుల్లయ్య, ఆర్టీవో వెంకటనారాయణ, ఆర్ అండ్ బి డి ఈ, నాగేశ్వర్ రావు, కమిషనర్ శేషాంజనస్వామి, ఆర్టీసీ డిపో మేనేజర్, వేందర్ గౌడ్, వార్డు కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, వంగ వెంకట్, రమణమూర్తి, వి మల్లికార్జునరావు, భూక్యా శ్రీనివాస్, ధర్మరాజు, పల్లపోతు సాయి, అబిద్, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, రత్నకుమారి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతుల భారీ ప్రదర్శనను విజయవంతం చేయండి సినీ గేయ రచయిత ప్రజా కవి మిట్టపల్లి సురేందర్

ప్రజా గొంతుక న్యూస్/ స్టేషన్ ఘనపూర్ /ప్రతినిధి ప్రసాద్:



ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న హైదరాబాదులో చేపట్టిన లక్ష డప్పులు వేయి గొంతుకల భారీ ప్రదర్శన మహాసభను విజయవంతం చేయాలని ప్రజా కవి రచయిత మిట్టపల్లి సురేందర్ మాజీ ఎమ్మెల్యేలు కొండేటి శ్రీధర్ కాసిపేట లింగయ్య కోరారు ఎస్ సి వర్గీకరణ అమలు కోసం మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న చేపట్టిన లక్ష డబ్బులు వేల గొంతులు భారీ సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా జనవరి 20న హన్మకొండ లోని వెయ్యి స్తంబాల గుడి నుండి జరిగే సంఘీభావ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ముందస్తుగా ధర్మసాగర్ లో మాదిగ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం డప్పు కళాకారుల ప్రదర్శనతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా కవి రచయిత మిట్టపల్లి సురేందర్ మాజీ ఎమ్మెల్యేలు కొండేటి శ్రీధర్ కాజీపేట లింగయ్య మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల నుండి ఎస్సీ వర్గీకరణ కోసం అనేక పోరాటాలు చేయడం జరిగిందన్నారు .వర్గీకరణ చివరి దశకు చేరుకోవడం జరిగిందని న్యాయమైన ఎస్సీ వర్గీకరణ కోసం ఈ రోజున మందకృష్ణ చేపట్టిన ఉద్యమానికి అన్ని కులాలు వివిధ పార్టీలు ప్రజా సంఘాలు కుల సంఘాలు మద్దతు ఇవ్వడం జరుగుతుందన్నారు. వర్గీకరణ అమలు కోసం హైదరాబాదులో జరుగు లక్ష డప్పులు వేయి గొంతుల వారి బహిరంగ సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి నుండి హైదరాబాద్ తరలివచ్చి మన నినాదాన్ని వినిపించాలని కోరారు. సభ విజయవంతం చేయడంలో భాగంగా అన్ని వర్గాల సంఘీభావ రాలి (జనవరి 20న)హన్మకొండ లోని వెయ్యి స్తంబాల గుడి నుండి నక్కల గుట్ట వరకు ఉందన్నారు. దీనిని విజయవంతం చేయడానికి మాదిగ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన చేయడం జరిగిందనీ ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య జర్నలిస్టులు కొట్టే శ్రీనివాస్ కొట్టే లెనిన్ సుధాకర్ బొడ్డు కరియప్ప పోలుమారి ప్రఫుల్ కుమార్ ,బొల్లెపాక రాజేష్ హనుమకొండ ప్రసాద్ ఇమ్మడి సునీల్ విజయ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పుట్ట బిక్షపతి గంగారపు శ్రీనివాస్ బొడ్డు శాంతి సాగర్ గుర్రపు ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అమ్మ వేణు బీసీ సంఘాల నాయకులు బొడ్డు ప్రభుదాస్ టిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు నిమ్మ సుదర్శన్ రెడ్డి బిజెపి జిల్లా నాయకులు బొడ్డు ప్రదీప్ కుమార్ టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బొడ్డు వాసుదేవ్ ఎక్స్ జెడ్పిటిసి, కూనూరు రాజు మాజీసర్పంచ్ కొలిపాక రమేష్ మాజీ సర్పంచ్ రొండి రాజు మాజీ ఎం పి టి సి బొడ్డు ఇమ్మన్ బి ఆర్ ఎస్ మండల నాయకులు, బొడ్డు ప్రతాప్ ట బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు బొడ్డు ప్రభుదేవ్ బి ఆర్ ఎస్ మండల యూత్ నాయకులు సోంపల్లి అన్వేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సింగారపు పవన్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల బాబు మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణం క్యాన్సల్ అయితే ఇక టికెట్ క్యాన్సిల్ చేసుకోకండి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



రైళ్లో ప్రయాణం చేయాలనుకునే వాళ్లు ముందుగానే టికెట్లు బుక్ చేసుకుంటారు. ముందస్తుగా టికెట్ బుక్ చేసుకోవడం వల్ల బెర్త్ కచ్చితంగా లభిస్తుంది. అయితే, కొన్నిసార్లు అనుకోకుండా ప్రయాణం క్యాన్సిల్ అవుతుంది. లేదంటే వాయిదా పడుతుంది. ఆ సమయంలో చాలా మంది టికెట్లు క్యాన్సిల్ చేసుకుంటారు. రైలు బయల్దేరే సమయాన్ని బట్టి టికెట్ క్యాన్సిలేషన్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. మిగతా మొత్తాన్ని రీఫండ్ ఇస్తారు. అయితే, ఇకపై టికెట్ క్యాన్సిల్ చేసుకోవాల్సి అవసరం లేదు. మీ టికెట్ ద్వారా ఇతరులు ప్రయాణించే అవకాశం కల్పించింది భారతీయ రైల్వే. ఈ విధానం వల్ల మీకు పూర్తి డబ్బులు వస్తాయి. ఇతరులు హాయిగా కన్ఫార్మ్ టికెట్ తో జర్నీ చేసే అవకాశం ఉంటుంది. ఇంతకీ ఈ కొత్త రూల్ ను ఎలా ఉపయోగించుకోవాలంటే. అనుకోకుండా ప్రయాణం క్యాన్సిల్ అయిన వారికి టికెట్ మార్పిడి సౌకర్యాన్ని కల్పిస్తున్నది భారతీయ రైల్వే సంస్థ. అయితే, ఓ కండీషన్ పెట్టింది. మీ టికెట్ మీద ప్రయాణం చేయాల్సిన వాళు మీ కుటుంబ సభ్యులు అయి ఉండాలి. అప్పుడే మీ టికెట్ మార్చుకోవచ్చు. మీ టికెట్ ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు ఇవ్వడానికి అవకాశం లేదు. అంటే, మీ రిజర్వేషన్ టికెట్ మీద కేవలం మీ కుటుంబ సభ్యులే జర్నీ చేసే అవకాశం ఉంటుంది.

# ఉమ్మడి జిల్లా స్థాయి పరీక్షలో శ్రీవిద్యా స్కూల్ప్రభంజనం.

అబాకాస్ పరీక్షలో ఉమ్మడి జిల్లా టాపర్స్.ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులు. ప్రజాగొంతుక పాపన్నపేట:





పాపన్నపేట...ఉమ్మడి జిల్లా స్థాయి అబాకస్ పరీక్ష లో పాపన్న పేట శ్రీ విద్యా విద్యార్థినిలు ఉత్తమ నైపుణ్యం ప్రదర్శించి మూడు క్యాటగిరిలలో జిల్లాస్థాయిలో ఫస్ట్ ర్యాంక్ లు సాధించారు. సంగారెడ్డి జిల్లా కందిలో విశ్వం ఎడ్యూ టెక్ ఆధ్వర్యంలో కొత్వాల్ హైస్కూల్ లో ఆదివారం ఉమ్మడి జిల్లా స్థాయి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలో ఉమ్మడి జిల్లా నుంచి32 స్కూల్స్ కు చెందిన 440 విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీ పరీక్షలో శ్రీ విద్య పాఠశాల పాపన్న పేటకు చెందిన శ్రీజ స్టార్ జూనియర్ స్థాయి పరీక్షలో మొదటి ర్యాంకు సాధించింది. ..జూనియర్ స్థాయి లో షిజా తనాయి జిల్లా స్థాయి మొదటి ర్యాంకు సాధించగా సీనియర్ స్థాయి పరీక్షలో ఆఫ్షా ద్వితీయ ర్యాంక్ సాధించినట్లు ప్రిన్సిపాల్ రవీందర్ తెలిపారు. ఉమ్మడి జిల్లా స్థాయి లో అబాకస్ పరీక్షల్లో శ్రీ విద్యా స్కూల్ విద్యార్థులు మంచి నైపుణ్యం ప్రదర్శించి మూడు కేటగిరిల్లో ర్యాంక్ లు సాధించినట్లు వెల్లడించారు. అబాకస్ లో మంచి ర్యాక్ లు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రవీందర్, కరస్పాండెంట్ నీలలాక్షప్ప, సుమన్, ఉపాధ్యాయురాలు ప్రియాంక, అనురాధ..దుర్గ,,స్రవంతి, ఇందిరా, శ్వేత లు ఉపాధ్యాయ బృంద0 ను అభినందించారు.



# రత్నాపూర్ లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 19:

మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని రత్నాపూర్ ఉన్నత పాఠశాలలో 1994-95 మరియు 1997-98 బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆనాడు విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పిన గురువులు వెంకటేశం, రవీందర్ చారి, సత్యనారాయణరెడ్డి, విద్యాసాగర్ లను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కుటుంబ సాగులతో కలిసి పాల్గొన్నారు.

# వన్ చాలెంజ్ బైక్ మెకానిక్ వర్క్ షాప్ ను ప్రారంభించిన

బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం : జనవరి: 19



హైదరాబాద్ లోని, విక్టోరియా మెమోరియల్, ఎన్టీఆర్ నగర్ నందు వన్ చాలెంజ్ బైక్ మెకానిక్ వర్క్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి డొక్కలబావి తండా నివాసి అయిన షేక్ నహీమ్ పాషా ప్రొప్రైటర్ గా ప్రారంభించిన టూ వీలర్ వర్క్ షాప్ దినదినాభివృద్ధి చెందాలని బుసిరెడ్డి పాండురంగారెడ్డి కొనియాడారు. తదనంతరం నహీమ్ పాషా టీం బుసిరెడ్డి పాండురంగారెడ్డి ని శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షరీఫ్ ,జానీ, రవీంద్రా చారి, నాగార్జున, కాంగ్రెస్ మెంబర్ శకుంతలా దేవి,అంజి,మణికుమార్,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు....

# సంగారెడ్డి పట్టణంలో నిర్వహించే సీపీఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: జనవరి:19




సంగారెడ్డి పట్టణంలో నిర్వహించే సీపీఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలసందర్భంగా జనవరి 25వతేది న పి యస్ ఆర్ గ్రౌండ్ లో మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే భారీ బహిరంగ సభను , 26, 27, 28వ తేదీలలో ప్రతినిధుల మహాసభలను జయప్రదం చేయాలని ముకుందాపురం గ్రామం లో పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, సీనియర్ నాయకులు కత్తి లింగారెడ్డి,మండల కమిటీ సభ్యులు వింజమూరి శివ,శాఖకార్యదర్శులు మలికంటి చంద్రశేఖర్, పాలోజు సుదర్శన్, మండల కమిటి సభ్యులు రాంరాజు యశోద, ఉషమ్మ, రాములమ్మ, లక్ష్మమ్మ ఇతరులు పాల్గొన్నారు

# ఆలయ నిర్మాణానికి రూ. 1.49999 లక్షల భారీ విరాళం


రెడ్ మిక్స్ కాంక్రీట్ యాజమాన్యం బంటారం మహేష్ గౌడ్ దంపతులు ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



నందిగామ మండల పరిధిలోని నర్సప్పగూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ధన కోట మైసమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఆదివారం నాడు బంటారం జయమ్మ సతయ్య గౌడ్ కుమారులు, రెడ్ మిక్స్ కాంక్రీట్ %ఢ% ఎం. జి. డౌలపర్స్ యాజమాన్యం బంటారం దీపిక మహేష్ గౌడ్ మరియు ఐ కన్ డిజిటల్ మార్కెటింగ్ యాజమాన్యం బంటారం సాన్విక రాఘవేందర్ దంపతులు తమ వంతు సహాయంగా రూ. 1,49,999 (ఒక లక్ష నలబై తొమ్మిది వేల తొమ్మిది వందల తొమ్మిది) విలువైన కాంక్రీట్‌ను భారీ విరాళంగా అందజేశారు. ఇదిలా ఉండగా, ధన కోట మైసమ్మ అమ్మ వారి పండగ కార్యక్రమంలో వచ్చే భక్తులకు మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం, రెడ్ మిక్స్ కాంక్రీట్ యాజమాన్యం బంటారం మహేష్ గౌడ్ మాట్లాడుతూ, "ఈ సృష్టిలో ఆధ్యాత్మికతకు ఉన్న శక్తి మరొకటి లేదని" చెప్పారు. గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, యువకులు తదితరులు ఆలయ నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయమని ఆయన కొనియాడారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి తమ వంతు సాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అర్హుల ఎంపిక జరగకుంటే గ్రామ సభలను అడ్డుకుంటాం

సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు
ప్రజా గొంతుక న్యూస్ బోనకల్ ప్రతినిధి// మంద అశోక్



మండలంలో ఈనెల 21 నుంచి 23 వరకు నిర్వహించే గ్రామసభల్లో నిజమైన అర్హుల ఎంపిక జరగకుంటే గ్రామ సభలను అడ్డుకుంటామని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండలంలోని కలకోట గ్రామంలో సిపిఐ శాఖ సమావేశం శాఖ కార్యదర్శి యంగల పెద్ద రమేష్ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు పథకాలలో గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీల సమక్షంలో ఆయా గ్రామ పంచాయతీలలో గ్రామసభలు ద్వారా అర్హుల జాబితా ఎంపిక చేయనున్నట్లు ఇప్పటికే అధికారులు తెలిపారన్నారు. ప్రభుత్వ పథకాలు నిజమైన అర్హులకే దక్కాలని, అటుగా ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ కమిటీలు కృషి చేయాలని కోరారు. గ్రామ సభలలో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఇందిరమ్మ కమిటీలు పనిచేయాలే తప్ప, గ్రామ కాంగ్రెస్ కమిటీల వ్యవహరించకూడదని హితవు పలికారు. గతంలో పంట నష్టపరిహారంలో పెద్ద ఎత్తున అధికారులు అవినీతికి, తావిచ్చారని, దీనిపై సిపిఐ అనేక నిరసన కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. రానున్న రోజుల్లో పేదల పక్షాన ప్రజా పోరాటాలు రూపొందించి, పేదలకు అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు యంగల ఏలేష్, మాతంగి శ్రీనివాసరావు, మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ బలుగూరి అచ్చయ్య, వెంకటమ్మ, చావా రామకృష్ణ, వసంత, ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులుగా గండూరి కృపాకర్

శుభాకాంక్షలు తెలిపిన క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు ప్రజా గొంతుక న్యూస్,(జనవరి19) సూర్యాపేట:



సూర్యాపేట పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులుగా నాలుగవ సారి గండూరి కృపాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు గండూరి కృపాకర్ కు అభినందనలు తెలిపారు. ఆదివారం నాడు ఏచూరి ముత్యాలమ్మ గుడి పక్కన గల గండూరి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో గండూరి కృపాకర్ నాలుగవ సారి పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా సింగిరికొండ ప్రదీప్ కుమార్, కోశాధికారి అనంతుల రాజేశ్వర్, ఉపాధ్యక్షులు గా గుండా మదుసూదన్, సాగిరాజు మదుసూదన్ రాజు, సయ్యద్ షఫి, సహాయ కార్యదర్శిగా బొమ్మగాని సైదులు, సంయుక్త కార్యదర్శి గా తేలుకుంట్ల చంద్రశేఖర్, దాసరి రమేష్, పిఆర్ వొ గా పాపని యాదగిరి లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా గండూరి కృపాకర్ మాట్లాడుతూ తనను నాలుగవ సారి సూర్యాపేట పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. పట్టణంలోని క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, ఎల్లవేళలా అందరికి అందుబాటులో వుంటూ, అందరితో కలిసి పనిచేస్తానని అన్నారు. ఎన్నికల అధికారులుగా గండూరి శంకర్, సింగిరికొండ రవీందర్, మొరిశెట్టి కోటేశ్వరరావు, ఈగ వెంకటేశ్వర్లు, కర్నాటి సురేందర్ లు వ్యవహరించారు.

# నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డిని సన్మానించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

గత నవంబర్ నెలలో జరిగిన లోకమంతన్ కార్యక్రమం ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన పలు స్కూల్ కాలేజీ మేనేజ్మెంట్ ల హాజరు"కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు" అనే సామెత జడచర్ల పట్టణ భారతీయ జనతా పార్టీ సీనియర్ రాష్ట్ర కార్యవర్గ నాయకుడు, వివేకానంద విద్యాసంస్థల కార్యదర్శి నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డికి పూర్తిగా సరిపోతుంది. గత నవంబరులో హైదరాబాద్ శిల్పారామాలో నిర్వహించిన లోకమంతన్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం సనాతన భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను కళలను పరిరక్షించి, ముందు తరాలకు అందజేయడమే. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది, దీనికి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని స్కూల్, ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యాలు, సుమారు నాలుగు లక్షల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపతి మురుము, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, ముఖ్యమంత్రులు, డిప్యూటీ ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు మరియు భాజపా పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఈరోజు జరిగిన లోకమంతన్ సక్సెస్ మీట్ కార్యక్రమంలో, తెలంగాణ రాష్ట్రంలోని స్కూల్, కాలేజీ యాజమాన్యాలను కేంద్రమంత్రి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. లోకమంతన్ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించిన, క్షేత్ర స్థాయిలో పనులను విజయవంతంగా నడిపించిన భాజపా రాష్ట్ర కార్యవర్గ నాయకుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హైదరాబాదులోని స్థానిక ఇంజనీరింగ్ కళాశాలలో సత్కరించారు.

# బన్నీ ఫ్యాన్... గంగమ్మ జాతర సాంగ్ కు డ్యాన్స్


సోషల్ మీడియాలో వైరల్ అయితున్న పుష్ప2 గంగమ్మ జాతర సాంగ్
ప్రజా గొంతుక, ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన 'పుష్ప-2' సినిమాలో గంగమ్మ జాతర సీన్ అద్భుతంగా ఉంటుందని, బన్నీ అదరగొట్టారని ఫ్యాన్స్ చెబుతున్నారు. అయితే, అదే శీను నువ్వు అభిమాని రీకియేట్ చేశాడు. చీర కట్టుకొని. ముఖానికి రంగు పూసుకొని ఓ ఆలయంలో డాన్స్ చేసి అదరగొట్టాడు. ఆ అమ్మవారి పూనిందా అనే అన్నట్లుగా ఆ యువకుడు చేసిన డ్యాన్స్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది

# ఉద్యోగ విరమణ వయస్సు పెంపుపై వస్తున్న ప్రచారంపై స్పష్టత ఇవ్వాలి


ఒకవేళ పెంచే ఆలోచన ఉంటే విరమించుకోవాలి డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం, సోమయ్య రాష్ట్ర కార్యదర్శి ఎస్, భాస్కర్ ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 19) సూర్యాపేట:




ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 61 సంవత్సరాల నుండి 63 సంవత్సరాలకు పెంచనున్నారని వివిధ పత్రికల్లో, టీ న్యూస్ ఛానల్ లో, సోషల్ మీడియాలో విస్తృతంగా వార్తల వస్తున్నాయని ఒకవేళ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంపు విషయమై ప్రభుత్వానికి ఆలోచన ఉంటే వెంటనే విరమించుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం, సోమయ్య, రాష్ట్ర కార్యదర్శి ఎస్, భాస్కర్ లు ప్రభుత్వాన్ని కోరారు. నేడు స్థానిక సిటీ హైస్కూల్లో సూర్యాపేట జిల్లా డిటిఎఫ్ నాల్గవ వార్షిక కౌన్సిల్ సమావేశానికి హాజరైన వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం పదవీ విరమణ వయస్సు 58 సంవత్సరాల నుండి 61 సంవత్సరాలకు పెంచడం ద్వారానే అనేకమంది నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని , వేలాది మంది ఉపాధ్యాయ ఉద్యోగులకు ప్రమోషన్ అవకాశాలు దెబ్బతిన్నాయని వయస్సు రీత్యా ఉద్యోగులకు అనారోగ్య సమస్యలు, పనిలో మందకొడితనం లాంటి అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయి అని అన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఇవ్వాల్సిన వివిధ చెల్లింపుల భారం తగ్గించుకోవడం వంటి కారణాలతో ఈ నిర్ణయం తీసుకుంటే అది సరికాదని, వెంటనే ఇప్పటికే రిటైర్ అయిన వారికి చెల్లించాల్సిన బిల్లులన్నీ చెల్లించాలని డిమాండ్ చేశారు . అలాగే సర్వీసులో ఉన్న వారి జిపిఎఫ్, పార్ట్ ఫైనల్, టిఎస్జిఎల్ఐ, మెడికల్ , సరెండర్ లీవ్ బిల్లులు చాలా కాలంగా ఈ కుబేర్లో పెండింగ్లో ఉన్నాయని, వెంటనే పెండింగ్ బిల్లులన్నీ మంజూరు చేయాలని, పెండింగ్ డీఏలు అన్నీ మంజూరు చేయాలని, పి ఆర్ సి ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్ లింగయ్య అధ్యక్షతన జరిగిన వార్షిక కౌన్సిల్ సమావేశంలో డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు సిహెచ్ వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు కే వేణు, ఆనంద్ భాస్కర్, రమణ, సిద్ధిక్ పాషా, జి వెంకటేశ్వర్లు, టీ ప్రభాకర్, బీ క్రాంతికుమార్ లతోపాటు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, డిటిఎఫ్ సూర్యాపేట జిల్లా పూర్వ అధ్యక్షులు ఎం దశరథ రామారావు, తెలంగాణ విశ్వవిద్యాలయ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఏ పున్నయ్య, నల్గొండ జిల్లా డిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి పి వెంకలు ,యాదాద్రి భువనగిరి డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఏం సత్తయ్యలు పాల్గొన్నారు

# నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కడియంశ్రీహరి

ప్రజాగొంతుక న్యూస్/లింగాల ఘణపురం :



మండలంలోని వడ్డిచెర్ల గ్రామం లో మండల పార్టీ అధ్యక్షులు,జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్ తండ్రి అయిన కృష్ణమూర్తి ఆదివారం అనారోగ్యంతో మరణించగా స్టేషన్ ఘణపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అలాగే కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమం లో జిల్లా,మండల నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామశాఖ అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుప్పగండ్ల గ్రామంలో ఉచిత నీటి శుద్ధి కేంద్రం ప్రారంభించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో




ఐక్యత ఫౌండేషన్ సహకారంతో, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, కుప్పగండ్ల గ్రామంలో ఉచిత నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కేంద్రం దాదాపు రూ.3,00,000 (మూడు లక్షలు)తో నిర్మించబడింది. గత కొన్ని రోజులుగా గ్రామంలో నీటి కొరత సమస్యను స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, తన సొంత నిధులతో ఈ నిర్మాణాన్ని పూర్తి చేసి, గ్రామస్తులకు త్రాగునీటి శాశ్వత పరిష్కారాన్ని అందించారు.ఈ సందర్భంగా, టీపీసీసీ కె సి .ఓ .ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, మాట్లాడుతూ"కుప్పగండ్ల గ్రామంలో ఎప్పుడైనా ఏ సమస్య ఉన్నా, నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, త్రాగు నీరు అనేది ప్రజల ఆరోగ్యానికి సంబంధించేది. సురక్షితమైన నీటిని మాత్రమే పానిమాటకంగా తీసుకోవడం వల్ల మనం ఆరోగ్యంగా ఉంటాం. ఐక్యత ఫౌండేషన్ ద్వారా గ్రామాల్లో, నియోజకవర్గం అంతటా నీటి సమస్యలను పరిష్కరించేందుకు మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తూ, ప్రజలకు మంచి నీరు అందించే ప్రయత్నం చేస్తున్నాం. భవిష్యత్తులో కూడా ఈ సేవలు కొనసాగుతాయి." గ్రామస్థులు, స్థానిక నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారికి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపి, ఈ నీటి ప్లాంట్ ద్వారా తమ సమస్యను త్వరగా పరిష్కరించినందుకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు,సీనియర్ నాయకులు తలసాని వెంకట్ రెడ్డి,కుప్పగండ్ల యువ నాయకుడు మొక్తాల రమేష్,దామోదర్ రెడ్డి, చెన్నయ్య గౌడ్, శ్రీను సాగర్, రమేష్ యాదవ్, కుమ్మరి రమేష్, ప్రభాకర్ సాగర్, శివరాజ్ గౌడ్, రమేష్ గౌడ్, శ్రీధర్, గోరటి జంగయ్య, గణేష్, కృష్ణ, బాలరాజు, మురళీ యాదవ్, ఫిషరీస్ చైర్మన్ మహేష్ ముదిరాజ్, గ్రామస్తులు, యువకులు, తదితరులు.

# ఆదిమహా విష్ణు దేవాలయం ను సందర్శించిన విద్యుత్ అధికారి డిఈ మల్లికార్జున్ దంపతులు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం లోని శ్రీ ఆదిమహా విష్ణు దేవాలయంలో స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించిన విద్యుత్ అధికారి డిఈ మల్లికార్జున్ దంపతులు. వీరికి స్వాగతం పలికి ఆహ్వానించిన దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి. పూజ అనంతరం వారిని శాలువాతో సత్కరించారు. దేవాలయ విశిష్టత గురించి వారికీ వివరించడం జరిగింది ఈ దేవాలయం కాకతీయుల కాలం నాటిదని, స్వయంబూ గా వెలసిన శ్రీ ఆది మహావిష్ణు స్వామి అని తెలంగాణాలోనే ఏకైక విష్ణు దేవాలయం ఈ దేవలమ్మ నాగవరం గ్రామంలో వెలిసారని చైర్మన్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ విద్యుత్ అధికారి ఏఈ సతీష్ దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గట్టు సుధాకర్ సురుగు శ్రీను పన్నాల రాజు రెడ్డి లైన్ మెన్లు సూర్యనారాయణ తిరుమలయ్య అసిస్టెంట్ లైన్మెన్ బొమ్మ కిషోర్ పున్న యాదగిరి బొమ్మ మహేష్ పులిగిల్ల రామాచారి గట్టు రామచంద్రం బొమ్మ రాములు జిన్నమోని రామకృష్ణ గట్టు శ్రీను కుంటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల ధర్నా ను విజయవంతం చేయాలి

సిఐటియు అధ్యక్షులు ఎం, రాంబాబు, కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 19) సూర్యాపేట:

ప్రభుత్వ సంస్థల్లో పని చేసి ఉద్యోగ విరమణ చేసి రెండు, మూడు సంవత్సరాలు పెన్షన్ శాంక్షన్ కాక పోవటం తదితర డిమాండ్ల పరిష్కారం కొరకు జనవరి 21హైదరాబాద్ బర్కత్ పూర ప్రావిడెంట్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నా లో పాల్గొనాలని విశ్రాంత ఉద్యోగులకు, కార్మికులకు సీఐటీయు సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యం. రాంబాబు, నెమ్మా ది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం నాడు ధర్నా ను సంబంధిత బాధితులకు తెలియ చేసే నిమిత్తం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ము లో ఆర్టీసీ, సహకార బ్యాంకు, సిమెంటు తదితర సంస్థల్లో సుదీర్ఘ కాలం పని చేసిన వారికి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారికి పెన్షన్ లేదని అన్నారు. ప్రావిడెంట్ కార్యాలయంలో విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ నిర్ధారించటం లో తీవ్ర జాప్యం జరుగుతుంది అని అన్నారు. పెన్షన్ సకాలంలో మంజూరి కాకపోవటం వలన విశ్రాంత ఉద్యోగుల కుటుంబాలు ఆర్థిక సమస్యల వలన మానసిక, శారీరక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్రాంత ఉద్యోగి మరణం చెందితే వారి వారసులకు పెన్షన్ చెల్లింపులు జరగటం లేదన్నారు. సమస్యల పరిష్కరం కోరుతూ జరిగే ధర్నా ను విజయవంతం చేయలని పిలుపునిచ్చారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్,(జనవరి19) సూర్యాపేట:



జిల్లా కేంద్రంలోని నవోదయ హై స్కూల్లో 2007-2008 పూర్వ విద్యార్థులు సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గురువులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకోవడం హర్షణీయమని తమ విలువైన సమయం కేటాయించి హాజరైన గురువులు, విద్యార్థులకు, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నవోదయ స్కూల్ కరస్పాండెంట్ మారం లింగారెడ్డి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రాము నాయక్, శ్రీను, నరేందర్ రెడ్డి, పూర్వ విద్యార్థులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు

యువజన కాంగ్రెస్ నాయకులు: ఉమ్మినేని రమేష్
ప్రజా గొంతుక న్యూస్ బోనకల్ ప్రతినిధి//మంద అశోక్



రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ల విషయంలో ఎవరూ అపోహపడకండి. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎన్ని రేషన్ కార్డులు ఇచ్చారో లెక్క చెప్పండి. జనవరి 26 నుండి నాలుగు పథకాలు (రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా) ప్రజా ప్రభుత్వం అందిస్తుంది.ఇది నిరంతర ప్రక్రియ కులగణన జాబితాలో ఉన్నా లేకున్నా అర్హత ఉన్న వాళ్లకు రేషన్ కార్డులు,ప్రజాపాలన, గ్రామ సభల్లో పెట్టుకున్న దరఖాస్తులను పరిగణలోకి తీసుకొని పరిమితి లేకుండా అర్హులకు రేషన్ కార్డులతో పాటు అన్ని రకాల పథకాలు ప్రజా ప్రభుత్వం ద్వారా ఇవ్వబోతున్నామని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఉమ్మినేని రమేష్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో





నందిగామ మండల బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ గౌడ్ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా, వై. అంజయ్య యాదవ్ ప్రజలందరూ ఈ నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు.మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,సీనియర్ నాయకులు వంకాయల నారాయణ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్,ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్,యూత్ వింగ్ మోహన్ నాయక్, మురళీధర్ రెడ్డి, గోవర్ధన్ యాదవ్, లింగం, శ్రీహరి, పరుశరామ్ నాయక్, ప్రసాద్ గౌడ్ శ్రీశైలం, విజయ్ గౌడ్, అరవింద్ తదితరులు.

# సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు..

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



కలెక్టరేట్ లో సోమవారం నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు. ఈనెల 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి (ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ) సర్వే కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులంతా క్షేత్రస్థాయిలో నిమగ్నం అయినందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




## ఆదిమహా విష్ణు దేవాలయం మహా అద్భుతం

/రజిత జిఎచ్ఎంసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో శ్రీ ఆదిమహా విష్ణు దేవాలయాన్ని సందర్శించిన జిఎచ్ఎంసి ప్రాజెక్ట్ ఆఫీసర్ రజిత వారి కుటుంబ సభ్యులు .స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.వారిని ఉందుగా దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి స్వాగతం పలికి దేవాలయంలోకి ఆహ్వానించారు.పూజా అనంతరం వారిని శాలువాలతో సత్కరించడం జరిగింది.ప్రాజెక్ట్ ఆఫీసర్ రజిత మాట్లాడుతూ మొదటి సారి స్వామి వారి ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్నామని అప్పటికి ఇప్పటికి దేవాలయం లో చాలా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని చైర్మన్ జంగారెడ్డి కృషి చాలా గొప్పదని ఆమె అన్నారు. ఈ దేవాలయం రానున్న రోజులలో గొప్ప దేవాలయంగా ప్రసిద్ధి చెందుతుందని అన్నారు. దేవాలయ అభివృద్ధి లో తనవంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన కార్యదర్శి గట్టు సుధాకర్ సురుగు శ్రీను పన్నాల రాజు రెడ్డి పున్న యాదగిరి బొమ్మ మహేష్ బొమ్మ రాములు కుంటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో చేరిన టిడిపి పార్టీనాయకులు

శేరిలింగంపల్లి ప్రతినిది జనవరి 19 (ప్రజాగొంతుక) :





చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కార్యాలయంలో మియాపూర్ , మాదాపూర్ , కొండాపూర్ డివిజన్ల లోనీ పలువురు తెలుగుదేశం పార్టీ నుండి నల్లూరి పట్టాభి రామ్, కనికంటి ప్రభాకర్ రావు ,అంకమ్మ చౌదరి, బ్రహ్మ, వెంకటేష్, శ్రీకాంత్, ప్రభాకర్ రెడ్డి ,సాగర్, నరసింహ మొదలగు వారు భారతీయ జనతా పార్టీలో చేరగా వారిని కండువా కప్పి పార్టీలోకి సాదరంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆహ్వానించారు.అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్ నియోజకవర్గ సమస్యలపై వినతిపత్రాలు అందజేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు భారతీయ జనతా పార్టీ లో చేరిన వారికి అభినందనలు తెలియజేశారు, పార్టీ ఆదేశాల మేరకు సిద్ధాంతాలకు కట్టుబడి, నిబద్ధతతో పనిచేసి బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు, రాబోయే రోజుల్లో ఈ ఎన్నికలు జరిగిన పార్టీ గెలుపుకోసం కృషి చేస్తూ, అధికారంలోకి తీసుకురావడానికి పనిచేయాలని సూచించారు, అలవికాని అమలకు నోచుకోని , హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందనీ, 12 నెలలలోనే కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసుగు చెంది ఉన్నారని, తీవ్ర వ్యతిరేకత వచ్చిందని ,ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని ,మనం రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజలకు వివరిస్తూ, భారతీయ జనతా పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తే అధికారంలోకి రావడం తథ్యం అన్నారు, ఎలాంటి సమస్యలు వచ్చిన వాటిని ఎత్తిచూపుతూ పరిష్కారానికి కృషి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో మాదాపూర్ కంటేస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, లింగంపల్లి కంటేస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేశ్, డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, జితేందర్, వంశీ రెడ్డి, సీనియర్ నాయకులు మాణిక్ రావు, రెడ్య నాయక్,శివ, రవీందర్ ,రత్నం, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు కీర్తి పురస్కారానికి ఎంపికైన కవి, జర్నలిస్టు మోటూరి నారాయణ రావు

శేరిలింగంపల్లి ప్రతినిది జనవరి 19 (ప్రజాగొంతుక) :



తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి కవి, జర్నలిస్టు డాక్టర్ మోటూరి నారాయణ రావు తెలుగు కీర్తి పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ ఛైర్మన్, ప్రపంచ తెలుగు సాహిత్య , సాంస్కృతిక అకాడమీ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, ఆ సంస్థ జాతీయ అధ్యక్షురాలు కొల్లు రమావతి ఒక ప్రకటనలో తెలిపారు . తెలుగు భాషా , సంస్కృతి, తెలుగు వైభవం , తెలుగు సాహిత్యం, తెలుగు కళల పరిరక్షణ కోసం నిరంతరాయంగా పనిచేస్తూ.. సాహిత్య, సామాజిక సేవా ప్రభంజనం సృష్టిస్తున్న శ్రీ శ్రీ కళా వేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ,బుక్ ఆఫ్ రికార్డ్స్ , వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 21 వ తేదీన విజయవాడలో శ్రీ కొత పూర్ణానంద విలాస్ కళా వేదికపై జరిగే జాతీయ సమావేశంలో తెలుగు కీర్తి పురస్కారం అందుకోనుండటంపై కవి మోటూరి నారాయణ రావు హర్షం వ్యక్తం చేశారు. ప్రతిష్టాత్మకమైన తెలుగు కీర్తి ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేసిన శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ చైర్మన్, ప్రపంచ తెలుగు సాహిత్య , సాంస్కృతిక అకాడమీ ఛైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్,ఆ సంస్థ జాతీయ అధ్యక్షురాలు కొల్లు రమావతి లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## చర్లపల్లిలో ఆరు కిలోల గంజాయి పట్టుకున్న అభ్కారి అధికారులు

ప్రజాగొంతుక న్యూస్ జనవరి 19, చర్లపల్లి ప్రతినిధి.



మేడ్చల్ జిల్లా, చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అభ్యారి టస్కోర్ గంజాయి ముఠాని చేదించారు. పోలీసులు వివరాలు ప్రకారం…నిషేదిత డ్రగ్స్, గంజాయి కొన్న అమ్మిన కఠిన చర్యలు తప్పవని మేడ్చల్ జిల్లా అభ్కారి అధికారి నవీన్ కుమార్ హెచ్చరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అభ్కారి ఉపఅధికారి ముకుంద్ రెడ్డి అదేశాల మేరకు అభ్యారి టస్కోర్ సిఐ భారత్ భూషన్ అధ్వర్యంలో ఆదివారం చర్లపల్లి రాంపల్లిలో దాడులు చేసి గంజాయి అమ్ముతున్న ఇద్దరిని పట్టుకున్నారు. మధ్యప్రదేశ్ చెందిన హరికుషావా వద్ద నాలుగు కిలోలు, ఒరిస్సాకు చెందిన బైనాథ్ బిస్వాల్ వద్ద రెండు కిలోల గంజాయి పట్టుకుని ఘటకేసర్ అబ్కారి స్టేషన్ లో అప్పగించినట్టు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి ఇద్దరి నుంచి రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో టాస్కోర్స్ సిఐ భరత్ భూషణ్, ఎస్ఐ శ్రీనివాన్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ రేషన్ కార్డు

గ్రామ సభల్లోనూ దరఖాస్తు తీసుకుంటాంలి
రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియలి
/ హనుమంతరావు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్
ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డు అందజేస్తామని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఒక ప్రకటనలో తెలిపారు రేషన్ కార్డు జారీకి సంబంధించి అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు కార్డులు అందజేస్తామని అన్నారు.గ్రామ సభల్లో, వార్డుల్లో, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించిన వాటిని పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు. ప్రజాపాలన ఫారములతో పాటు ఇచ్చిన దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. కుటుంబంలో విభజన అయినవారు కొత్త కార్డు కావాలని తీసుకున్న దరఖాస్తును కూడా పరిశీలిస్తామన్నారు. గతంలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలిస్తామని అన్నారు. ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తు సమర్పించకపోయినా గ్రామాలు, వార్డుల్లోకి వచ్చే అధికారులకు దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు.ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుని ప్రజా పాలన ఆన్లైన్ లో రాని వారు కూడా గ్రామ సభల్లో, ప్రజా పాలన సేవ కేంద్రాల్లో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ బాధితుడికి అప్పగింత: ఎస్సై సంపత్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నాగార్జున సాగర్ నియోజక వర్గం :జనవరి :19




నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం పైలాన్ కాలనీకి చెందిన నాట్కో విశ్రాంత ఉద్యోగి అయిన శ్రీను తన కుటుంబంతో కలిసి విజయ్ విహార్ నందు గల క్యాంటీన్ కి వెళ్లి భోజనం చేసి ఇంటికి వెళ్లి చూసుకోగా తన మొబైల్ ఫోన్ మిస్ అయినట్టుగా గమనించి ఎంత వెతికినా కనిపించకపోవడంతో విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇట్టి ఫిర్యాదు పై స్పందించిన విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్ వెంటనే కానిస్టేబుల్ సతీష్ రెడ్డి తో కలసి సాంకేతికత సహాయంతో మొబైల్ ఫోన్ ట్రేస్ చేసి బాధితుడికి అందజేయడం జరిగింది.ఫిర్యాదు అందిన వెంటనే త్వరితగతిన స్పందించి తన మొబైల్ ట్రేస్ చేసి అప్పగించిన విజయపురి టౌన్ పోలీస్ సిబ్బందికి బాధితుడు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## కాంగ్రెస్ క్రికెట్ కప్పు గెలిచిన ముల్కనూరు సీనియర్ జట్టు

ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి:

సంక్రాంతి పర్వదినం సందర్భంగా గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాల నే లక్ష్యంతో మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో నేడు జరిగిన ఫైనల్ మ్యాచ్ లో ముల్కనూర్ సీనియర్స్ జట్టు, ముల్కనూర్ జూనియర్స్ పై గెలిచి కప్ గెలుచుకుంది. మండలంలోని వివిధ గ్రామాల నుండి పాల్గొన్న 26 జట్లతో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల అనిల్ ఆధ్వర్యంలో ఈ క్రీడోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.విజేతలైన ముల్కనూరు సీనియర్స్ జట్టు, రెడ్ క్రాస్ సంస్థ ఉపాధ్యక్షులు పెద్ది వెంకట నారాయణ గౌడ్ చేతుల మీదుగా ట్రోఫీ తో పాటు 10,000 రూపాయల నగదు బహుమతి అందుకున్నారు. విజేత జట్టుకు నగదు బహుమతిని కొత్తకొండ దేవాలయ చైర్మన్ చంద్ర శేఖర్ గుప్త మరియు రన్నెర్స్ టీమ్ కి 5000 రూపాయలు నగదు పారితోషికాన్ని ఊసకోయిల ప్రకాష్ ఇచ్చి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ క్రీడా కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మరియు క్రికెట్ క్రీడాకారులకు హైదరాబాద్ కేర్ ఆస్పత్రి వారు జ్ఞాపికలను బహుకరించారు.ఇట్టి కార్యక్రమం లో మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్, అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ శివారెడ్డి, అసెంబ్లీ యూత్ వైస్ ప్రెసిడెంట్ పోగు శ్రీకాంత్,సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రాకేష్ యాదవ్, మండల కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్లు అనిల్, రాజు పాల్గొన్నారు.





## లారీ ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు...

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )నాగార్జున సాగర్ నియోజక వర్గం :జనవరి :19

లారీ ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం పెద్దవూర మండల కేంద్రంలోని చౌరస్తా లో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బొల్లారం గ్రామానికి చెందిన నిమ్మల సతీష్ ముసలమ్మ చెట్టు గ్రామం నుండి పెద్దవూర కు వస్తుండగా చౌరస్తాకు రాగానే లారీ డ్రైవర్ అజాగ్రత్తగా నడిపి బైకుకు తగిలించడంతో అతని కుడి చేతి పై లారీ తొక్కించుకోని వెళ్లడంతో కుడి చేయి నుజ్జు నుజ్జవ్వగా అక్కడ ఉన్న స్థానికులు గమనించి 108 సిబ్బందికి ఫోన్ చేసి చికిత్స నిమిత్తం నాగార్జునసాగర్ కమల నెహ్రూ హాస్పిటల్ కు తరలించగా డాక్టర్ల సలహా మేరకు మెరుగైన చికిత్స నిమిత్తంకు హైదరాబాద్ కు తరలించారని కుటుంబ సభ్యుల నుండి ఫిర్యాదు తీసుకొని కేసు చేసి దర్యాప్తు చేస్తామని పెద్దవూర ఎస్సై వీరబాబు తెలిపారు.

## మియాపూర్ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు కృషి : కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

శేరిలింగంపల్లి ప్రతినిది జనవరి 19 (ప్రజాగొంతుక) :



మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరంగాపురం కాలనీ సమస్యలను పరిష్కరించాలని ఆదివారం కాలనీ వాసులు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ను కలిసి వినత పత్రం అందజేశారు.అనంతరం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ కాలనీలో తలెత్తినటువంటి డ్రైనేజీ, మంజీరా మంచినీటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, పీఏసీ ఛైర్మెన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో కాలనీలో నెలకొన్న డ్రైనేజీ, మంజీరా మంచినీటి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని కార్పొరేటర్ తెలిపారు.ముఖ్యంగా మియాపూర్ డివిజన్ ప్రజలకు అన్నివేళల్లో అందుబాటులో ఉంటూ ప్రజా జీవనానికి అన్నిరకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషిచేస్తానని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం కాలనీ అధ్యక్షులు కేశవ్, కాలనీ వాసులు షాబుద్దిన్, శ్రీధర్, సుబ్బారావు, కొండల్ రావు, రాంగోపాల్, త్యనారాయణ, రెడ్డి నాయక్, అనంత రామ్ చారి, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# కొన్నే రెడ్డి సంక్షేమ సంఘ నూతన కార్యవర్గ కమిటీ నియామకం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిదిబచ్చన్నపేట :జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలో రెడ్డి సంక్షేమ సంఘ (పెద్దల) నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఉమ్మెత్తల అనంతరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వంచ కృష్ణారెడ్డి, కోశాధికారిగా కొండి ఉప్పల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కొప్పురపు జలంధర్ రెడ్డి, కార్యదర్శిగా చెరుకు కృష్ణారెడ్డి, ఉప కోశాధికారిగా బడేకోలు క్రాంతి కుమార్ రెడ్డి, సమాచార అధికారిగా ఉప్పల లింగారెడ్డి, గౌరవ సలహాదారులుగా వంచ లింగారెడ్డి, కొప్పురపు ఉప్పల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా మినుకురి యాదిరెడ్డి లింగాల కృష్ణారెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్నే రెడ్డి సంక్షేమ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.





# చిన్నారిని ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీనాయకులు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచన్నపేట పిఏసిఎస్ ఛైర్మెన్ పులిగిల్ల రజిత పూర్ణచందర్ కూతురు నూతన వస్త్రాలంకారణ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో సర్పంచులా ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, కృష్ణంరాజు,మండల కోఆర్డినేటర్ ఫిరోజ్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎండి జావిద్ , గూడ శిద్దారెడ్డి, కంసని మహేందర్ రెడ్డి, ఐలయ్య , గుర్రాల నర్సిరెడ్డి, ఈదులకంటి ప్రతాప్ రెడ్డి, కొండి వెంకట్ రెడ్డి, సిద్దిరాంరెడ్డి, గిరబోయిన బలసిద్దులు , తమడపల్లి తిర్మలరెడ్డి , మండల మైనారిటీ అధ్యక్షులు అజీమ్, మండల మాజీ కొఆప్షన్ షబ్బీర్,ముషిణి రాజు, రాజు, మాజీ కొమురవెల్లి డైరెక్టర్ జూకంటి కిష్టయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేత

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామానికి చెందిన గోనెగాళ్ళ మాతమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి డిశ్చార్జి అయి ఇంటికి వచ్చిన ఆమెను పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి వైద్య ఖర్చుల నిమిత్తం 5000 ఐదువేల రూపాయలు సాయం గా కోడూరు శివకుమార్ గౌడ్ అందించారు. రేక్కాడీతే గానే డొక్కాడని కడు నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించినందుకు గాను మాతమ్మ కుటుంబ సభ్యులు శివకుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటికొండ వడ్ల నరసింహ చారి చెవిటి సోమయ్య చెవిటి శ్రీకాంత్ పారుపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

సామాజిక సేవ కార్యకర్త పోతుల రాములు యాదవ్ జనగాం జిల్లా,బచ్చన్నపేట మండలం, పోచన్నపేటగ్రామం లో ఇటీవల మృతి చెందిన దొమ్మాట నరసమ్మ వయసు 80 సంవత్సరాలు వారి కుటుంబానికి ఆర్థిక సాయం రూపాయలు 5000 ఇవ్వడం అయినది. గ్రామ ప్రజలు శ్రీపతి అనిల్ బుడిగె రామచంద్రం ,కో క్కలకొండ లింగయ్య ,మంత్రి సిద్ధులు, దొమ్మాట వెంకటేశం,నల్ల మహేందర్ ,నల్ల సుమన్ ,వస్పరి నర్సింహులు దొమ్మాట రాజు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

